ninadam.in

తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

గురువారం, మార్చి 5, 2026 | సంపుటి - 22 | సంచిక 158 | వెల - 7 | పేజీలు - 12 - 8

Published from Hyderabad, Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam




## భారత్ చేరుకున్న ఫిన్‌లాండ్ అధ్యక్షుడు

### విమానాశ్రయంలో స్టబ్‌కు ఘనంగా స్వాగతం

**న్యూఢిల్లీ, నినాదం:** ఫిన్‌లాండ్ అధ్యక్షుడు అలెగ్జాండర్ స్టబ్ భారత్ విచ్చేశారు. నాలుగు రోజుల పర్యటనలో భాగంగా బుధవారం మధ్యాహ్నం ఆయన ఢిల్లీ చేరుకున్నారు. విమానాశ్రయంలో ఆయనకు కేంద్ర విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి కీర్తి వర్దన్ సింగ్ ఆధ్వర్యంలోని బృందం ఘన స్వాగతం పలికింది. గార్డ్ ఆఫ్ ఆనర్ లభించింది. స్టబ్‌తోపాటు ఫిన్‌లాండ్‌కు చెందిన పలువురు కీలక నేతలు, అధికారులు కూడా ఇండియా చేరుకున్నారు.

2

# ప్రాజెక్టుల భూసేకరణకు రూ.5000 కోట్లు

## జూన్ 2 నాటికి భూసేకరణ పూర్తి

- సింగూర్ డ్యామ్ భద్రతకు కట్టుదిట్టమైన చర్యలు
- త్వరలోనే స్వయంగా డ్యామ్‌ను సందర్శిస్తా
- పాలెం వాగు ప్రాజెక్ట్ గేట్లు, రెగ్యులేటర్ సమస్యలను పరిష్కరిస్తా
- ప్రాజెక్ట్ పరిస్థితిని క్షేత్రస్థాయిలో వెళ్లి సమీక్షించండి
- అధికారులకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశాలు

**సంగారెడ్డి బ్యూరో, మార్చి4 (నినాదం):** సింగూర్ డ్యామ్ భద్రత ప్రభుత్వానికి అత్యున్నత ప్రాధాన్యమని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. హైదరాబాద్ మహానగరానికి ప్రాణాధారంగ నిలిచిన సింగూర్ ప్రాజెక్టు పరిరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం పూర్తిస్థాయిలో చర్యలు తీసుకుంటుందని ఆయన తెలిపారు. స్వయంగా తాను సింగూర్ ప్రాజెక్టును సందర్శించి పరిస్థితిని పూర్తిస్థాయిలో సమీక్షిస్తానని ఆయన ప్రకటించారు.

▸▸వివరాలు 8లో..




### హిందూ పండగలంటే చిన్న చూపెందుకు

**సిఎం రేవంత్‌ను ప్రశ్నించిన రాజాసింగ్**



హిందు పండుగలు, ముస్లింల పండుగల మధ్య తెలంగాణ ప్రభుత్వం తేడాలు ఎందుకు చూపిస్తోందని గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ ప్రశ్నించారు. అలాగే హిందూ పండగలపై చిన్న చూపెందుకని అన్నారు. ఈ మేరకు ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు.

2

### ఇది మనిషి సృష్టించిన పెను విషాదం

**ఇరాన్‌లో పాఠశాల బాలికల మృతిపై కెటిఆర్**



2

### కొనుగోళ్లు లేక రైతుల ఆందోళన

**అన్ని ప్రాంతాల్లో మక్కలు కొనాలి**

**మాజీమంత్రి హరీష్ రావు**



# ఐదోరోజూ దాడులు

## ఇజ్రాయిల్ దాడులకు దీటుగా ఇరాన్ బాంబులు

### ఇరాన్ రహస్య భూగర్భ అణు ప్రాజెక్ట్ ధ్వంసం : ఇజ్రాయిల్ రక్షణ దళం ప్రకటన

### ఇరాన్ నేతగాఖమేనీ కుమారుడు ముజ్తబా? అధికార మార్పిడి జరిగిందని ప్రచారం

- *అధికారికంగా వెల్లడించడమే తరువాయి*
- *శ్రీలంక తీరంలో ఇరాన్ నౌకపై దాడి*
- *101 మంది గల్లంతయినట్లు సమాచారం*
- *హర్ముజ్ జలసంధిలో సడలింపులు*
- *చైనా చమురు నౌకలకు ఇరాన్ అనుమతి*
- *టెహ్రాన్ ప్రార్థనా మందిరంలో ఖమేనీ మృతదేహం*
- *మూడ్రోజుల పాటు ప్రజల సందర్శనకు అనుమతి*
- *మోడీ పర్యటనలకు దాడులకు లింకేంటి*
- *యుంద్ధం అన్నది మా ప్రణాళికలో భాగం*
- *విమర్శలకు దీటుగా స్పందించిన ఇజ్రాయిల్*

ఇరాన్, అమెరికా`ఇజ్రాయెల్ సంయుక్త కూటమి మధ్య యుద్ధం ఐదోరోజైన బుధవారం నాడు మరింత తీవ్రమైంది. దీంతో మధ్యప్రాచ్యంలో ఉద్రిక్తతలు అంతకంతకూ పెరుగుతున్నాయి. ఇరాన్ క్షిపణి లాంచర్లు, ఆయుధ ఫ్యాక్టరీలను టార్గెట్ చేస్తూ ఇజ్రాయెల్ దాడులు జరుపుతోంది. సుప్రీం లీడర్ ఆయతుల్లా అలీఖమేనీ మరణించడంతో ఇరాన్ తదుపరి నాయకత్వంపై ఎవరు పగ్గాలు అందుకుంటారన్న చర్చలో ఖమేనీ కుమారుడే ముందువరసలో ఉన్నట్లు సమాచరం. ఇప్పుడా పాలనా పగ్గాలను ఖమేనీ కుమారుడు ముజ్తబా హాళస్సేనీ ఖమేనీకి అప్పగించినట్లు వార్తలు వెలువడుతున్నాయి. గతంలో ప్రభుత్వ పదవిని నిర్వహించిన అనుభవమేదీ లేని ముజ్తబా.. త్వరలోనే సుప్రీంలీడర్ గా బాధ్యతలు చేపట్టనున్నట్లు సమాచారం. ఆయతుల్లా అలీ ఖమేనీ రెండో కుమారుడే ముజ్తబా.

6 వివరాలు



## ఇరాన్ యుద్ధ నౌకను మేమే ముంచేశాం

### అమెరికా రక్షణశాఖ మంత్రి పీట్ హెగ్సెత్

### టెహ్రాన్‌పై ఇజ్రాయిల్ వైమానిక దాడులు

### ఇరాన్‌కు చెందిన యాక్ 130 యుద్ధ విమానం కూల్చివేత

**న్యూఢిల్లీ,మార్చి4(నినాదం):** శ్రీలంక తీరంలో ఇరాన్ యుద్ధ నౌక 'ఐఆరఐఎస్ దేనా' ను తామే ముంచేశామని అమెరికా ప్రకటించింది. హిందూ మహాసముద్రంలో ఆ నౌకపై జలాంతర్గామి టార్పిడోలతో దాడి చేసినట్లు అమెరికా రక్షణశాఖ మంత్రి పీట్ హెగ్సెత్ ధ్రువీకరించారు. రెండో ప్రపంచ యుద్ధం తర్వాత శత్రుదేశంపై ఈ తరహా దాడి ఇదే మొదటిదని తెలిపారు. పెంటగాన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు.

## భారీగా పతనమైన రూపాయి విలువ

### ఇరాన్ యుద్ధ సంక్షోభమే కారణం..



2 వివరాలు

6 లక్షల మంది మహిళల

# హెల్త్ ప్రొఫైల్ తయారీ

- ఈ నెల 8 నుంచి స్క్రీనింగ్ ప్రారంభం
- టీ డయాగ్నస్టిక్స్ ద్వారా ఒక్కొక్కరికి 30 రకాల పరీక్షలు
- 4 దశల్లో ఆరోగ్యశాఖ కార్యక్రమాలు
- అంతర్జాతీయ మహిళ దినోత్సవం కానుక
- ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలపై మంత్రి దామోదర్ రాజనర్సింహ సమీక్ష

**హైదరాబాద్,మార్చి4(నినాదం):** రాష్ట్రవ్యాప్తంగా స్వయం సహాక సంఘాల మహిళల హెల్త్ ప్రొఫైల్ రూపొందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ కార్యక్రమాన్ని ఈ నెల 8వ తేదీన అంతర్జాతీయ మహిళా దినోత్సవం నాడు ప్రారంభించాలని ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అధికారులకు సూచించారు. ప్రజాపాలన`ప్రగతి ప్రణాళికలో భాగంగా ఆరోగ్యశాఖ నిర్వహించాల్సిన కార్యక్రమాలపై సెక్రటేరియట్‌లో మంత్రి దామోదర్ రాజనర్సింహ బుధవారం సమీక్ష చేశారు. ఈ సమావేశంలో ఆరోగ్య శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ క్రిస్టినా జడ్ చొంగ్తు, హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ కమిషనర్ సంగీత సత్యనారాయణ, ఆరోగ్యశ్రీ సీఈవో ఉదయ్ కుమార్, డ్రగ్ కంట్రోల్ అథారిటీ డైరెక్టర్ జనరల్ షానవాజ్ ఖాసీం, డీఎంఈ నరేంద్ర కుమార్, టీవీవీపీ కమిషనర్ అజయ్‌కుమార్, డీహెచ్ రవిందర్ నాయక్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

▸▸తరువాయి 2లో..

# హోంమంత్రి అమిత్ షాతో సీఎం భేటీ

- ఇటీవల నక్సల్స్ లొంగుబాటు తదితర విషయాల ప్రస్తావన
- సిఎంను, డిజిపి బృందాన్ని అభినందించిన అమిత్ షా



**న్యూఢిల్లీ, మార్చి4(నినాదం):** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి న్యూఢిల్లీ పర్యటన బిజీ బిజీగా సాగుతోంది. బుధవారం రాత్రి కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షాతో సీఎం రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు. అందుకోసం అమిత్ షా నివాసానికి ఇప్పటికే సీఎం రేవంత్ రెడ్డి చేరుకున్నారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలు చర్చించినట్లు తెలుస్తోంది. సీఎం వెంట తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి, ఎసఐబీ ఐజీ సుమతి, ఇంటెలిజెన్స్ అదనపు డైరెక్టర్ విజయ్ కుమార్ ఉన్నారు.

▸▸తరువాయి 2లో..

మండలిని కుదిపేసిన

## తిరుమల లడ్డూ వ్యవహారం

- మంత్రి అచ్చన్నక్రిస్టియన్ వ్యాఖ్యలపై మండిపడ్డ వైసిపి
- స్పీకర్ పోడియం వద్ద ఆందోళనకు దిగిన వైసిపి సభ్యులు
- అచ్చన్న క్షమాపణలు చెప్పాలని డిమాండ్
- స్పీకర్ మోషెన్ రాజుకు మంత్రి అచ్చన్న క్షమాపణలు
- గందరగోళం మధ్య వాయిదా.. తిరిగి నేటికి సభ వాయిదా

2 వివరాలు

## ఆగివున్న కారును వేగంగా ఢీకొన్న కారు


- నుజ్జునుజ్జు అయిన కారు.. ఐదుగురు దుర్మరణం
- బధితులంతా బెంగళూరు వాసులుగా గుర్తింపు



**చిత్తూరు,మార్చి4(నినాదం):** చిత్తూరు జిల్లాలోని పలమనేరు శివారులో బుధవారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ఐదుగురు ప్రాణాలు కోల్పోయారు. జాతీయ రహదారిపై ఆగి ఉన్న లారీని వెనుక నుంచి కారు బలంగా ఢీకొట్టడంతో ఈ దుర్ఘటన చోటుచేసుకుంది.

# 4 దశల్లో ఆరోగ్యశాఖ కార్యక్రమాలు

- కూటమి వచ్చాకనే పెట్టుబడుల రాక • ఉద్యోగాలు, మౌలిక సదుపాయాల కల్పన
- విద్యాశాఖలో ఐటితో పాటు ఎఐ వినయోగం • మధ్య తరగతి, పేదవారికి యూనివర్సల్ హెల్త్ స్కీమ్
- పేదల వైద్యం కోసం ఒక్కొక్కరికి 20లక్షల వరకు ఖర్చు • పిపిపి మోడల్‌లో కాలేజీల నిర్మాణం
- ప్రతి నియోజకవర్గంలో 100 పడకల ఆస్పత్రులు • చిన్న పరిశ్రమలకు పెద్ద ఎత్తున ప్రోత్సాహం
- 20లక్షల ఉద్యోగాల కల్పన హామీ దిశగా ప్రణాళిక • 30,500కు పైగా ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చాం
- ఇప్పటివరకూ 6,28,327మందికి ఉద్యోగాలు • టూరిజం అభివృద్ధితో ఉద్యోగాల కల్పనకు కృషి
- రూ.9,03,562 కోట్ల పెట్టుబడులు వచ్చాయి • ఇప్పటికే 72 ప్రాజెక్టులకు శంకుస్థాపన
- విశాఖలో ఐటి కంపెనీలు స్థాపన జరుగుతున్నాయి
- అసెంబ్లీలో పలు అంశాలపై సుదీర్ఘంగా మాట్లాడిన చంద్రబాబు



2

## భారత్ చేరుకున్న ఫిన్‌లాండ్ అధ్యక్షుడు

స్టబ్ తన పర్యటన సందర్భంగా ఇండియాతో కీలక ఒప్పందాలు చేసుకుంటారు. ఈ మేరకు అనేక అంశాలపై చర్చలు జరపనున్నారు. ముఖ్యంగా ద్వైపాక్షిక సంబంధాలు, వ్యాపారం, వాణిజ్యం, సాంకేతిక రంగంలో సహకారం వంటి అంశాల్లో ఒప్పందాలు జరుగుతాయి. స్టబ్స్.. ఈ చర్చల్లో భాగంగా గురువారం ప్రధాని మోదీతో చర్చలు జరుపుతారు. అలాగే, రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉప రాష్ట్రపతి రాధాకృష్ణన్‌తో కూడా సమావేశమవుతారు. స్టబ్స్ ఇండియాలో పర్యటిస్తున్న సందర్భంగా ప్రధాని మోదీ సోషల్ మీడియా వేదికగా స్పందించారు. స్టబ్స్‌కు స్వాగతం పలుకుతున్నట్లు తెలిపారు. స్టబ్స్ పర్యటన ఇరు దేశాల మధ్య సంబంధాల బలోపేతానికి ఉపయోగపడుతుందని, గురువారం ఆయనను కలుసుకునేందుకు ఉత్సాహంగా ఎదురుచూస్తున్నానని పేర్కొన్నారు. భారత పర్యటనపై స్టబ్ కూడా ప్రత్యేకంగా స్పందించారు. భారత పర్యటనపై హర్షం వ్యక్తం చేశారు. ఇక్కడ ప్రధాని మోదీ, రాష్ట్రపతి ద్రౌపది ముర్ములను కలుసుకోబోతున్నట్లు వెల్లడించారు. గురువారం సాయంత్రం మీడియాతో మోదీ, స్టబ్ మాట్లాడుతారు. ఫిన్‌లాండ్ ప్రధాని పెంటెరి ఒర్పో ఇటీవలే ఇండియాలో పర్యటించారు. న్యూఢిల్లీలో జరిగిన ఏఐ ఇంపాక్ట్ సదస్సులో ఆయన పాల్గొన్నారు. ఇక.. ఇండియా, ఫిన్‌లాండ్ మధ్య చాలాకాలంగా స్నేహపూర్వక సంబంధాలున్నాయని భారత విదేశీ వ్యవహారాల శాఖ ప్రతినిధి రణధీర్ జైశ్వాల్ అన్నారు.

## హిందూ పండగలంటే చిన్న చూపెందుకు

**హైదరాబాద్, నినాదం:**

హిందు పండుగలు, ముస్లింల పండుగల మధ్య తెలంగాణ ప్రభుత్వం తేడాలు ఎందుకు చూపిస్తోందని గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ ప్రశ్నించారు. అలాగే హిందూ పండగలపై చిన్నచూపెందుకని అన్నారు. ఈ మేరకు ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. ముస్లింలకు ఇఫ్తార్ ఇచ్చినట్లుగానే హిందువుల కోసం ప్రత్యేక వేడుకలు చేసేలా కాంగ్రెస్ సర్కార్ ప్రకటన చేసేలా చూడాలని కోరారు. రంజాన్ కోసం ఇఫ్తార్ మాదిరిగా హిందువుల కోసం నవరాత్రి వేడుకలకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని డిమాండ్ చేశారు. ముస్లింల ఓట్ల కోసం ఇఫ్తార్ వేడుకలను చేసే నేతలకు హిందువుల ఓట్లు అవసరం లేదా అని ప్రశ్నించారు. ముస్లింల ఓట్ల గురించి టోపీ పెట్టుకొనే రాజకీయ పార్టీలకు హిందువులు బుద్ధి చెప్పాలని ఎమ్మెల్యే రాజాసింగ్ సూచించారు.

## ఇది మనిషి సృష్టించిన పెను విషాదం

**హైదరాబాద్, నినాదం:**

ఇరాన్ పై ఇజ్రాయెల్, అమెరికా దాడులతో మధ్యప్రాచ్యం అట్టుడుకుతోంది. ఇజ్రాయెల్, అమెరికా బలగాలు వైమానిక దాడులతో ఇరాన్‌ను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. ఇరాన్ కూడా ఇజ్రాయెల్‌పైన, తన పరిసర దేశాల్లోని అమెరికా సైనిక స్థావరాలపైన ప్రతిదాడులు చేస్తోంది. ఫలితంగా పశ్చిమాసియాలో పరిస్థితులు ఉద్రిక్తంగా మారాయి. ఈ నేపథ్యంలో ఈ మారణహోమంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కామెంట్ చేశారు. ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ సంయుక్తంగా జరిపిన దాడుల్లో ఓ బాలికల పాఠశాల నేలమట్టమవగా.. ఆ శిథిలాల కింద చిక్కుకుని 165 మంది బాలికలు ప్రాణాలు కోల్పోయారు. ఇవాళ వారి అంత్యక్రియలు విషాదకరంగా జరిగాయి.ఈ నేపథ్యంలో.. 'పాఠశాలపై ఇజ్రాయెల్, అమెరికా బలగాలు జరిపిన దాడుల్లో ప్రాణాలు కోల్పోయిన 165 మంది బాలికల అంత్యక్రియలకు సంబంధించిన భయంకరమైన, మనసును కలచి వేసే దృశ్యాలు..' అని పేర్కొంటూ కేటీఆర్ ఆ మరణించిన బాలికల సామూహిక సమాధుల దృశ్యాన్ని తన అధికారిక ఎక్స్ ఖాతాలో షేర్ చేశారు. యుద్ధం ఆవశ్యకత గురించి చెబుతున్న ఉద్దేశాలు ఏవైనా ఇది మనిషి సృష్టించిన విషాదమేనని కేటీఆర్ పేర్కొన్నారు. ఈ యుద్ధం రాబోయే తరాలకు బాధను, విషాదాన్ని మాత్రమే మిగిల్చుతుందని తన ఎక్స్ పోస్టులో రాసుకొచ్చారు.

## కొనుగోళ్లు లేక రైతుల ఆందోళన

**సిద్దిపేట, నినాదం:**

తెలంగాణలో అవసరమైన అన్ని ప్రాంతాల్లో మక్కల కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని మాజీ మంత్రి హరీష్‌రావు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతుల గురించి కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోకపోవడం వల్ల రైతన్నలు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రకృతి వైపరీత్యాలను ఎదుర్కొంటూ ఆరుగాలం కష్టపడి పండించిన రైతులకు కాంగ్రెస్ పాలనలో కష్టాలు తప్పడం లేదని అన్నారు. షాపుల్లో ఇవ్వాల్సిన యూరియా యాపుల్లో ఇస్తామని ఆర్భాటంగా ప్రకటించిన రేవంత్ సర్కార్ విఫలమయ్యిందని అన్నారు. కోతల దశకు వచ్చినా పంట పెట్టుబడి సాయం ఇవ్వలేని దుస్థితికి చేరిందని పేర్కొన్నారు. కనీసం పండించిన పంటైనా అమ్ముకుందా మంటే కొనుగోలు కేంద్రాల ఏర్పాటులోనూ అదే నిర్లక్ష్యం, వైఫల్యం కొట్టొచ్చినట్లు కనబడుతుందని వెల్లడించారు. సిద్దిపేట జిల్లా, నంగునూరు మండలం, ఆరేపల్లి (అక్కెనపల్లి) గ్రామంలో సుమారు 350 ఎకరాల్లో మక్క సాగు చేస్తున్న రైతులు ప్రతి ఏటా నష్టపోతున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం శోచనీయమన్నారు. దీంతో రైతులు ప్రైవేట్ వ్యాపారులకు తక్కువ ధరకు అమ్మాల్సి వస్తోందని అన్నారు. అనేక జిల్లాల్లో కొనుగోలు కేంద్రాలు ఆలస్యంగా ప్రారంభమవడం, అసలు ఏర్పాటు చేయక పోవడం, చెల్లింపులు ఆలస్యం కావడం, రవాణా సదుపాయాల లేమి వంటి సమస్యలు రైతులను ఆర్థికంగా కుదేలు చేస్తున్నాయని హరీష్‌రావు పేర్కొన్నారు. కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి, మద్దతు ధర చెల్లించి మక్కలు కొనుగోలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## కారును వేగంగా ఢీకొన్న కారు

**చిత్తూరు,మార్చి4(నినాదం):**

చిత్తూరు జిల్లాలోని పలమనేరు శివారులో బుధవారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ఐదుగురు ప్రాణాలు కోల్పోయారు. జాతీయ రహదారిపై ఆగి ఉన్న లారీని వెనుక నుంచి కారు బలంగా ఢీకొట్టడంతో ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. ప్రమాద తీవ్రతకు కారులో ప్రయాణిస్తున్న ఇద్దరు పురుషులు, ముగ్గురు మహిళలు అక్కడికక్కడే మృతిచెందారు. స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందజేశారు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. ఈ ప్రమాదంపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పలమనేరు జాతీయ రహదారిపై నిలిపి ఉంచిన లారీని ఓ కారు వెనుక వైపు నుంచి అత్యంత వేగంతో వచ్చి ఢీకొట్టింది. ఈ ఘటనలో ఆ కారు పూర్తిగా ధ్వంసమైంది. మృతులు బెంగళూరు నగరంలోని రాజాజీ నగర్ ప్రాంతానికి చెందిన వారిగా గుర్తించారు. వారు తిరుమల శ్రీవారి దర్శనానికి వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగిందని చిత్తూరు జిల్లా పోలీసులు తెలిపారు.మృతులను మోహన్ దాస్ (71),నాగరాజారావు (61),కుసుమ (61),జయంతి (59),పూజ (33)గా గుర్తించారు.పోలీసులు మృతదేహాలను పోస్టుమార్టం కోసం స్థానిక ఆస్పత్రికి తరలించి, బంధువులకు సమాచారం ఇచ్చారు. పలమనేరు ప్రమాదంపై ఏపీ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఈ ఘటనపై సంబంధిత అధికారులకు ఫోన్ చేసి వివరాలు అడిగి తెలుసుకున్నారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ప్రమాదానికి గల కారణాలపై పూర్తి స్థాయి విచారణ జరపాలని అధికారులను మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆదేశించారు. ఈ ప్రమాదానికి కారణం కారు డ్రైవర్ నిర్లక్ష్యమా..? ఇతర సాంకేతిక కారణాలేమైనా ఉన్నాయా..? అనే కోణంలో జిల్లా పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. జాతీయ రహదారులపై వాహనదారులు జాగ్రత్తగా ప్రయాణించాలని అధికారులు సూచిస్తున్నారు. ఈ ఘటనతో పలమనేరు ప్రాంతంలో విషాద వాతావరణం నెలకొంది.

## యంగ్ ఇండియా స్కూల్స్ టెండర్లలో అవినీతి

**మాజీమంత్రి హరీష్ రావు విమర్శలు**

హైదరాబాద్ :యంగ్ ఇండియా స్కూల్స్‌లో జరిగిన అవినీతి అంతా ఇంతా కాదు.. అన్ని ఆధారాలు ఉన్నాయి. త్వరలో అన్ని బయట పెడుతానని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. ప్రభుత్వ పనితీరుపై హరీష్ రావు మీడియాతో మాట్లాడుతూ.. యంగ్ ఇండియా స్కూల్స్‌లో ఎవరికి ఎక్కువ టెండర్లు ఇచ్చారో అన్ని ఆధారాలు ఉన్నాయన్నారు. పరిపాలనలో ముఖ్యమంత్రికి పట్టు రావడం లేదని.. మేము ప్రతిపక్షంగా సక్సెస్ అయ్యామని పేర్కొన్నారు. ఖమ్మంకు కేటీఆర్ వెళ్లారు.. ఇప్పుడు స్థలాలు ఇస్తాం.. ఇండ్లు కట్టిస్తాం అన్నారు. నేను శారదా పీఠం వెళ్లాను.. అది ఆపుతున్నాం అన్నారు. దేవాదుల ప్రాజెక్టు వెళ్లాం. వెంటనే ముఖ్యమంత్రి కూడా వెళ్లారు. హెల్త్ సిటీకి వెళ్లాం ప్రతి దానికి మేము వెళ్లాక స్పందిస్తున్నారని హరీష్ రావు మండిపడ్డారు. జర్నలిస్టుల హెల్త్ స్కీంను గాలికి వదిలేశారని.. మేము ఉన్నప్పుడు ప్రత్యేక జీవో ఇచ్చాం. ఉద్యోగులకు ఎలా ఉండేదో అలానే జర్నలిస్టులకు ఉండేదని పేర్కొన్నారు.

### 6 లక్షల మంది మహిళల

# హెల్త్ ప్రొఫైల్ తయారీ



ఈ సందర్భంగా ఈ నెల 6 నుంచి జూన్ 12 వరకూ 99 రోజులపాటు చేపట్టనున్న కార్యక్రమాలపై ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులకు మంత్రి దిశానిర్దేశం చేశారు. హాస్పిటళ్లలో రోజువారీ వైద్య సేవలకు ఆటంకం కలగకుండా 99 డేస్ యాక్షన్ ప్లాన్ ఉండాలని సూచించారు. అధికారులు రూపొందించిన ప్రణాళికను స్వల్ప మార్పులతో మంత్రి ఆమోదించారు. మొత్తం 4 దశల్లో కార్యక్రమాలు నిర్వహించాలని నిర్ణయించారు. తొలి దశలో మార్చి 6 నుంచి 31వ తేదీ వరకు 26 రోజుల పాటు మాతా శిశు సంరక్షణ, కౌమార దశ బాలికలు, వృద్ధుల ఆరోగ్య సేవలపై దృష్టి కేంద్రీకరించనున్నారు. హాస్పిటళ్లలో పారిశుద్ధ్య నిర్వహణ, పెండింగ్ ఫైళ్ల పరిష్కారం, ఆస్తుల వెరిఫికేషన్ వంటి పరిపాలనా పరమైన అంశాలను చక్కదిద్దడంతో పాటు.. క్షేత్రస్థాయిలో రక్తహీనత నివారణ, పాఠశాలలు, అంగన్‌వాడీల్లో పిల్లలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించనున్నారు. మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని సెల్ఫ్ హెల్ప్ గ్రూపు మహిళల హెల్త్ ప్రొఫైల్ తయారీ ప్రోగ్రామ్‌ను ప్రారంభిస్తారు. తెలంగాణ డయాగ్నస్టిక్స్ సహకారంతో ఒక్కో మహిళకు మొత్తం 30 రకాల పరీక్షలు చేయనున్నారు. మార్చి 8 నుంచి మూడు దశల్లో సుమారు 46 లక్షల మంది మహిళలకు పరీక్షలు చేయనున్నారు. తొలి దశలో ప్రతి జిల్లా నుంచి 5 మండలాల్లో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించి, రెండో దశలో మరో 10 మండలాల్లో, చివరి దశలో మిగిలిన అన్ని మండలాల్లో స్క్రీనింగ్ చేపట్టనున్నారు. మొత్తం స్క్రీనింగ్‌ను 6 నెలల్లో పూర్తి చేయాలని మంత్రి సూచించారు.ప్రజాపాలన రెండో దశను ఏప్రిల్ 1 నుంచి 15వ తేదీ వరకు నిర్వహిస్తారు. ఈ 15 రోజుల్లో అసంక్రమిత వ్యాధులైన బీపీ, షుగర్, కేన్సర్ వంటి వాటిని గుర్తించేందుకు సబ్ సెంటర్ల పరిధిలో విస్తృతమైన స్క్రీనింగ్ క్యాంపులు ఏర్పాటు చేస్తారు. జిల్లా డే కేర్ కేన్సర్ సెంటర్లలో కీమోథెరపీ సేవలను మ్యాపింగ్ చేయడంతో పాటు, డయాలసిస్ రోగులకు వైరల్ ఇన్ఫెక్షన్ పరీక్షలు తప్పనిసరి చేయాలని మంత్రి ఆదేశించారు. ఇక ఏప్రిల్ 16 నుంచి మే 15 వరకు సాగే మూడో దశలో అంటువ్యాధుల నియంత్రణ, ప్రజారోగ్య సన్నద్ధతపై యంత్రాంగం దృష్టి సారించనుంది. టీబీ ముక్త్ భారత్ లక్ష్యంగా టీబీ కేసులను గుర్తించడంతో పాటు.. ఎండలు ముదురుతున్న నేపథ్యంలో వడదెబ్బ, డెంగ్యూ, మలేరియా వంటి సీజనల్ వ్యాధులపై ప్రజల్లో అవగాహన కల్పించి, అత్యవసర మందులను అందుబాటులో ఉంచాలని మంత్రి ఆదేశించారు. 16 నుంచి జూన్ 12 వరకు నాలుగో దశలో పట్టణ ప్రాంతాల్లో ఆరోగ్య సేవలను విస్తరించనున్నారు. ముఖ్యంగా జీహెచ్ఎంసీ, సైబరాబాద్, మేడ్చల్ పరిధిలోని 145 అర్బన్ పీహెచ్‌సీలను పాలిక్లినిక్స్‌గా అప్‌గ్రేడ్ చేసి, స్పెషాలిటీ వైద్య సేవలను అందించాలని మంత్రి సూచించారు. బస్తీల్లో మొబైల్ వెహికిల్స్ ద్వారా వైద్య శిబిరాలు నిర్వహించి పేదలకు వైద్యం చేరువ చేయనున్నారు. ఫుడ్ సేఫ్టీ మేళాలు నిర్వహించి ప్రజల్లో కల్తీ ఆహారంపై చైతన్యం తీసుకురావాలని మంత్రి సూచించారు.

## హోంమంత్రి అమిత్ షాతో సీఎం రేవంత్ భేటీ

ఇటీవల పలువురు మావోయిస్టు అగ్రనేతలు దేవ్ జీ అలియాస్ తిప్పిరి తిరుపతి, మల్లా రాజిరెడ్డి, నూనె నర్సింహారెడ్డి తదితరులు తెలంగాణ ప్రభుత్వం ఎదుట లొంగిపోయారు. ఈ విషయాన్ని సిఎం రేవంత్, డిజిపిలు కేంద్రహోంమంత్రి అమిత్ షాకు వివరించినట్లు తెలుస్తోంది. తెలంగాణకు సంబంధించి నక్సల్స్ నిర్మూలన జరిగిందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా అమిత్ షా సిఎం రేవంత్‌ను, డిజిపి బదాన్ని అభినందించారు. దేశంలో మావోయిస్టులు నిర్మూలించేందుకు కేంద్రం నిర్దేశించుకున్న లక్ష్యం ఆపరేషన్ కగార్ మరికొద్ది రోజుల్లో ముగియనుంది. అలాంటి వేళ.. మార్చి మొదటి వారంలో అగ్రనేతలంతా ఒకేసారి తెలంగాణ ప్రభుత్వం ఎదుట లొంగిపోవడం దేశవ్యాప్తంగా చర్చ జరిగింది. అలాగే మావోయిస్ట్ పార్టీ కార్యదర్శి గణపతి అలియాస్ ముప్పాళ్ల లక్ష్మణ రావు నేపాల్‌లో ఉన్నారంటూ వార్త కథనాలు వెలువడ్డాయి. ఆయన ప్రస్తుతం వృద్ధాప్య సమస్యలతో బాధపడుతున్నారని సదరు కథనాల్లో స్పష్టం చేశారు. ఆయన్ని స్వదేశం తీసుకొచ్చేందుకు తెలంగాణ పోలీసులు ఇప్పటికే రంగంలోకి దిగారాంటూ ప్రచారం సాగుతోంది. ఇంకోవైపు దశాబ్దాలుగా అజ్ఞాతంలో ఉన్న గణపతి లొంగిపోవాలంటూ ఆయన సోదరుడు ఇప్పటికే మీడియా ద్వారా కోరిన విషయం విదితమే. ఈ మావోయిస్ట్ అగ్రనేతలు ఆసిఫాబాద్ అడవుల్లో పోలీసులు ఎదుట లొంగిపోయారు. అలాంటి వేళ.. సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో డీజీపీతోపాటు సుమతి, విజయ్ కుమార్‌లను అమిత్ షా స్వయంగా అభినందించారని తెలుస్తోంది.

## ఇరాన్ యుద్ధ నౌకను మేమే ముంచేశాం

ఇజ్రాయెల్‌తో కలిసి ఇరాన్‌పై దాడులను ఇప్పుడిప్పుడే ప్రారంభించామని, త్వరలో మరిన్ని దాడులు జరగబోతున్నాయని చెప్పారు. తమ వద్ద అపరిమిత సంఖ్యలో గ్రావిటీ బాంబులు ఉన్నాయని, వాటిని ఉపయోగిస్తామన్నారు. కొన్ని రోజుల్లోనే ఇరాన్ గగనతలాన్ని పూర్తిగా తమ నియంత్రణలోకి తీసుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. ఇరాన్ (ఎసజీని) అణు కార్యక్రమాలను నాశనం చేయడంపైనే తమ దృష్టి ఉందని చెప్పారు. తమ దేశ తీరంలో ఓ ఇరాన్ యుద్ధ నౌక మునిగిపోతున్నట్లు శ్రీలంక ప్రకటించిన విషయం తెలిసిందే. అందులోని 32 మందిని రక్షించి.. ఆస్పత్రిలో చేర్చినట్లు ఓ ఉన్నతాధికారి తెలిపారు. ఆ నౌకలో 180 మంది ఉన్నట్లు సమాచారం ఉందని చెప్పారు. మరోవైపు.. ఘటనాస్థలంలో ఇప్పటివరకు 87 మృతదేహాలను గుర్తించినట్లు శ్రీలంక నౌకాదళం తెలిపింది.

**టెహ్రాన్‌పై ఇజ్రాయిల్ వైమానికి దాడులు**

ఇరాన్ రాజధాని టెహ్రాన్‌పై వైమానికి దాడులతో ఇజ్రాయెల్ బుధవారం నాడు భీకరంగా విరుచుకుపడింది. ఇరాన్‌కు చెందిన యాక్‌130 యుద్ధ విమానాన్ని టెహ్రాన్ గగనతలంలో ఇజ్రాయెల్ అడ్వాన్స్‌డ్ ఎఫ్‌35 యుద్ధవిమానం కూల్చేసింది. ఎఫ్‌35 ఫైటర్ జెట్ ఒక మానవ సహిత శత్రు విమానాన్ని గగనతలంలో కూల్చివేయడం ఇదే తొలిసారని ఇజ్రాయెల్ రక్షణ దళం తెలిపింది. ఇజ్రాయెల్ ఎఫ్‌35 స్పెషల్ వెర్షన్ యుద్ధ విమానాన్ని అమెరికా డిఫెన్స్ కంపెనీ లాక్‌హీడ్ మార్టిన్ నిర్మించింది. ప్రపంచంలోని అత్యంత అడ్వాన్స్‌డ్ యుద్ధవిమానాల్లో ఇది ఒకటిగా చెబుతారు. రాడార్‌లు కనిపెట్టడానికి వీలులేని విధంగా ప్రత్యేక ఫీచర్స్‌తో దీన్ని రూపొందించారు. ప్రత్యేకమైన ఆకారంలో, ఇంటర్నల్ వెపన్స్ స్టోరేజీ, సెన్సార్లు, ఫ్యూయెల్ సిస్టమ్ కలిగి ఉంటుంది. కాగా, యాక్‌130ను రెండు సీట్లతో ట్రైనింగ్, లైట్ కంబాట్ జెట్‌గా రష్యా రూపొందించింది. ప్రధానంగా దీనిని పైలట్ల శిక్షణకు ఉపయోగిస్తారు. పోరాటాల సమయంలో ఆయుధాలు తీసుకువెళ్లేందుకు కూడా దీనిని ఉపయోగిస్తుంటారు. ఇజ్రాయెల్ బుధవారం తెల్లవారుజాము నుంచే టెహ్రాన్‌పై పెద్దఎత్తున విరుచుకుపడింది. రాజధాని నగరం చుట్టూ భారీ పేలుళ్లు వినిపించినట్టు ఇరాన్ టెలివిజన్ రిపోర్ట్ చేసింది. ఇరాన్ నుంచి వచ్చే క్షిపణులను అడ్డుకునేందుకు ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్‌ను యాక్టివేట్ చేసినట్టు ఇజ్రాయెల్ తెలిపింది. జెరూసలేం సమీపంలో కూడా పేలుళ్లు వినిపించాయి.

**భారీగా పతనమైన రూపాయి విలువ**

న్యూఢిల్లీ

సంక్షోభం నేపథ్యంలో రూపాయి విలువ భారీగా పతనమైంది. ముడి చమురు ధరలు పెరగడంతో బుధవారం అమెరికా డాలర్‌తో పోల్చితే రూపాయి మారకం విలువ 67 పైసలు క్షీణించి ఆల్‌టైమ్ కనిష్ఠ స్థాయి 92.16కు చేరింది. దేశీయ ఈక్విటీ మార్కెట్లలో భారీ అమ్మకాలు, విదేశీ ఇన్వెస్టర్లు నిధులను ఉపసంహరించుకోవడమే భారత కరెన్సీ పతనానికి కారణమని మార్కెట్ నిపుణులు పేర్కొన్నారు. రూపాయి విలువ పతనం వల్ల విదేశీ నిధులు తరలిపోయి కంపెనీల లాభాలపై తీవ్ర ప్రభావం పడుతుంది. పశ్చిమాసియా యుద్ధ ప్రభావంతో బంగారం, వెండితో పాటు డాలర్ ప్రాబల్యంతో స్టాక్ మార్కెట్లు కూడా భారీ స్థాయిలో పతనమయ్యాయి. మూడు రోజులుగా వరుస నష్టాలతో డీలాపడిన భారతీయ స్టాక్ మార్కెట్లు.. నాలుగో రోజూ తీవ్ర నష్టాలను చవిచూశాయి. అంతర్జాతీయంగా ముదురుతున్న యుద్ధ మేఘాలు దేశీయ స్టాక్ మార్కెట్లను కుదిపేస్తున్నాయి. ఓ దశలో 1,700 పాయింట్ల మేర క్షీణించిన సెన్సెక్స్.. చివరకు కాస్త కోలుకుని 1122 పాయింట్ల నష్టంతో గట్టెక్కింది. ఉదయం 78525 పాయింట్ల వద్ద ప్రారంభమైన సెన్సెక్స్(క్రితం రోజు ముగింపు 80,238) ఇంట్రాడేలో 78,443 కనిష్ఠ స్థాయికి చేరింది. చివరకు 79,116 వద్ద ముగిసింది. నిఫ్టీ కూడా ఓ దశలో 500 పాయింట్ల పతనాన్ని చవిచూసి.. చివరకు 385 పాయింట్ల నష్టంతో 24,480 వద్ద ముగిసింది. దీంతో ఇన్వెస్టర్ల లక్షల కోట్ల సంపద ఆవిరైంది. కొద్ది రోజుల కిందటే 91 రూపాయల మార్క్‌ను దాటిన రూపాయి విలువ.. అనతి కాలంలోనే 92ను కూడా దాటడం ఆందోళనకర అంశంగా మారింది. కేంద్ర ప్రభుత్వం నిర్వహించే అంతర్జాతీయ లావాదేవీలన్నీ డాలర్ మీదే ఆధారపడి ఉన్న ప్రస్తుత పరిస్థితుల్లో రూపాయి విలువ 90ని దాటడంతో దేశ ఆర్థిక వ్యవస్థను మరింత ఒత్తిడిలోకి నెట్టే అవకాశముంది. గతంలో ఎప్పుడూ ఇంత భారీ స్థాయిలో రూపాయి విలువ పతనమవ్వలేదు. ఈ యుద్ధం మరికొన్ని రోజులపాటు ఇలాగే కొనసాగితే మార్కెట్లు మరింత కుంగిపోయే ప్రమాదం ఉందని మార్కెట్ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఇన్వెస్టర్లు ఆచితూచి అడుగు వేయాలని హెచ్చరిస్తున్నారు.

## 4 దశల్లో ఆరోగ్యశాఖ కార్యక్రమాలు

**అమరావతి,మార్చి4(నినాదం):**

కూటమి ప్రభుత్వం కొలువుదీరిన తర్వాత రాష్ట్రంలో పెట్టుబడులు, ఉద్యోగాలు, మౌలిక సదుపాయాల కల్పన ఊపందుకుందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వెల్లడించారు. ఆయా అంశాలపై బుధవారం నాడు అసెంబ్లీలో సీఎం చంద్రబాబు నాయుడు సుదీర్ఘంగా వివరించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రసంగిస్తూ.. 'విద్యాశాఖలో ఐటీని వినియోగించుకున్న అనంతరం ఏఐను సైతం వినియోగించుకుంటున్నారు. మధ్య తరగతి, పేదవారికి యూనివర్సల్ హెల్త్ కవరేజి తేవడంతోపాటు ప్రతి ఒక్కరికీ రూ.2.50లక్షల ఇన్సూరెన్స్ ఎన్డీయే ప్రభుత్వం చేసింది. పేద వారికి వైద్యం కోసం ప్రతి ఒక్కరికి రూ.20లక్షల వరకూ ఖర్చు చేయడానికి సిద్ధం. పీపీపీ కింద కాలేజీల నిర్మాణం చేస్తున్నాం. ప్రతి నియోజకవర్గంలో 100 పడకల ఆస్పత్రులు ఏర్పాటు చేస్తాం అని అన్నారు. పీపీపీ అంటే ప్రైవేట్ కాదు.. పబ్లిక్ ప్రైవేటు పార్ట్‌నర్‌షిప్ మాత్రమే. మాతృభాషలోనే ప్రాథమిక విద్య ఉండాలి. అందుకే దానిని మనం ప్రోత్సహిస్తున్నాం గత పాలనలో చాలా పరిశ్రమలు రాష్ట్రాన్ని విడిచి వెళ్లిపోయాయి. బ్రాండ్ పోతే చాలా కష్టం. ఆర్బీఐ ఇటీవల ఒక పబ్లికేషన్ ఇచ్చారు. అయితే దీని ప్రకారం మన రాష్ట్రంలో చిన్న పరిశ్రమలు తగ్గిపోయాయి. గత ప్రభుత్వం గంజాయిని ప్రోత్సహించింది తప్ప ఒక్క డీఎస్సీ, ఒక్క కానిస్టేబుల్ ఉద్యోగం కూడా ఇవ్వలేదు. 20లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని మాట ఇచ్చాం.. దాన్ని నిలబెట్టుకుంటాం. మంత్రి నారా లోకేశ్ నేతృత్వంలోని ఉద్యోగాలు కల్పించే కమిటీ చాలా బాగా పనిచేస్తోంది. టూరిజానికి పరిశ్రమల స్థాయి కల్పించాం. నియోజకవర్గానికి ఒక పారిశ్రామిక పార్క్ పెడుతున్నాం. ఎంఎస్ఎంఈలలో సుమారు 2.40లక్షల వరకూ ఉద్యోగాలు వచ్చాయి. ప్రభుత్వ ఉద్యోగాలు 30,500కు పైగా ఇచ్చాం. రాష్ట్రంలో ఇప్పటివరకూ 6,28,327మందికి ఉద్యోగాలు ఇచ్చాం అన్నారు. 20నెలల్లో టీడీపీ, జనసేన, బీజేపీలు ఒకే మాటగా నిలబడ్డాయి. ఒక్క రూపాయికి విశాఖలో భూమి కేటాయించాలన్నప్పుడు నేను ఆలోచించా. అయితే మొదట టీసీఎస్‌కు ఇచ్చాం. ఈ నిర్ణయంతో అనేక మార్పులు వచ్చాయి. గత 20 నెలల్లో అనేక కంపెనీలు విశాఖకు క్యూ కట్టాయి. ఆర్సెలర్ మిట్టల్ 69 వేల కోట్ల ఫేజ్ వన్‌ను ప్రారంభిస్తారు. అందుకు మార్చి 26న భూమి పూజ చేస్తాం. ఏప్రిల్ నెలలో విశాఖలో గూగుల్‌కు భూమి పూజ చేస్తాం. ఇకపై ఎవ్వరూ ప్రభుత్వం వద్దకు వచ్చే అవసరం లేకుండా వారికి ఇవ్వాల్సిన మొత్తాన్ని ఆన్‌లైన్‌లోనే అందిస్తాం. అతిథి దేవోభవ మన విధానం.... టూరిజం మా ప్రయారిటీ' అని చెప్పారు. విశాఖ పార్ట్‌నర్‌షిప్ సమ్మిట్‌తో దూకుడు.. 15 రంగాల్లో 613 ఒప్పందాలు తద్వారా రూ.13.25 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయి. 16.13 లక్షల మందికి ఉద్యోగాలు రానున్నాయి. ఇప్పటి వరకు 20 నెలల్లో 15 సార్లు ఎస్ఐపీబీ సమావేశం జరిగింది. అందులో మొత్తం 237 ప్రాజెక్టులకు ఆమోదం తెలిపాం. రూ.9,03,562 కోట్ల పెట్టుబడులు వచ్చాయి. ఇప్పటికే 72 ప్రాజెక్టులకు శంకుస్థాపన చేశాం. ఎస్ఐపీబీ ఆమోదంతో 8,54,817 ఉద్యోగాలు వస్తున్నాయి. 77,469 మంది నిరుద్యోగ యువతకు స్కిల్ ట్రైనింగ్‌తోపాటు వర్క్ ఫ్రమ్ హోం ఫెసిలిటీ కల్పిస్తాం. విశాఖలో గూగుల్ డేటా సెంటర్, టీసీఎస్, కాకినాడలో గ్రీన్ హైడ్రోజన్. అలాగే రాష్ట్రానికి ఎల్జీ, ఐబీఎం, కాగ్నిజెంట్, సిఫీ, బీపీసీఎల్, టాటా పవర్, రెన్యూ పవర్, తాజ్, ఐటీసీ, రిలయన్స్, రేమాండ్ వంటి బడా సంస్థలు వస్తున్నాయి. 20 నెలల్లో 6.28 లక్షల ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాం. కూటమి ప్రభుత్వం వచ్చాక మొత్తం 6,28,347 ఉద్యోగాలు సాకారమయ్యాయి. ప్రభుత్వ ఉద్యోగాలు 30,607 ద్వారా డీఎస్సీ, కానిస్టేబుళ్ల నియామకాలు పూర్తి చేశాం అని చంద్రబాబు వివరించారు. క్యాపిటల్ సబ్సిడీ, రీయింబర్స్‌మెంట్, స్టాంపు డ్యూటీ మినహాయింపులు, పారదర్శక భూ కేటాయింపులు వంటి చేశాం. హోటళ్లు, రిసార్టులు, టెంట్ సిటీలు, థీమ్ పార్కులు మౌలిక సదుపాయాలలో భారీ పెట్టుబడులు వచ్చాయి. దీంతోపాటు పర్యాటక ఉపాధి, కారవాన్, హోమ్‌స్టే, బి అండ్ బి విధానాలు.. అడ్వెంచర్ స్పోర్ట్స్ మార్గదర్శకాలను రూపొందించాం. టెంపుల్ టూరిజానికి అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్నాం అని అన్నారు. విశాఖ భాగస్వామ్య సదస్సులో టూరిజం రంగంలో 102 ఓనీజల ద్వారా రూ.18,448 కోట్ల పెట్టుబడులపై ఒప్పందాలు జరిగాయి. వీటి ద్వారా 3,06,648 ఉద్యోగాలను రాబోతున్నాయి. ఎనిమిది ప్రధాన పర్యాటక ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధి కోసం కేంద్రం రూ.428 కోట్ల మేర నిధులను గ్రాంట్‌ను అందించింది. రూ.98 కోట్లతో సూర్యలంక బీచ్, రూ.94 కోట్లతో అఖండ గోదావరి, రూ.78 కోట్లతో గండికోట గార్జ్, రూ.54 కోట్లతో సింహాచలం ప్రాజెక్ట్, రూ.30 కోట్లతో బొర్రా గుహలు, రూ.25 కోట్లతో అహోబిలం, రూ.25 కోట్లతో నాగార్జునసాగర్ బౌద్ధ సర్క్యూట్ చేపట్టాం అని చంద్రబాబు తెలిపారు.


**SHRIRAM Finance**

**శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్**
రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్‌ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్: 6వ అంతస్తు (లెవల్-2), బిల్డింగ్ నెం. Q2, ఆరమ్ Q పార్క్, జెన్ 4/1, టిటిసి, థానె, బేలాపూర్ రోడ్, ఘన్‌సోలి, నవీ ముంబయి-400710.

**లాంఛనప్రాయ స్వాధీనతా నోటీసు**

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (సదరు చట్టము) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 (సదరు రూల్స్)లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ వారు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ వారితో విలీనమై, తదుపరిగా శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ కంపెనీ లిమిటెడ్ పేరు ఇన్‌కార్పొరేషన్ సర్టిఫికెట్ తేది: 13.11.2022 ద్వారా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా మార్చబడినది), భారత కంపెనీల చట్టము 1956 ప్రకారం ఒక కంపెనీగా రిజిస్టర్డ్ చేయబడి, నాన్ బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కార్యకలాపాలు నిర్వహిస్తున్న సదరు సంస్థ యొక్క నమోదిత కార్యాలయము: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032 మరియు పరిపాలన కార్యాలయం: 6వ అంతస్తు (లెవెల్ 2), బిల్డింగ్ నెం. క్యూ2, ఆరమ్ క్యూ పార్క్, జెన్ 4/1, టిటిసి, థానె-బేలాపూర్ రోడ్, ఘన్‌సోలి, నవీ, ముంబయి-400710 వారు దిగువ సంతకము చేసిన అధీకృత అధికారి జారీ చేసిన డిమాండ్ నోటీసులలోని దిగువ పట్టికలో తెలిపిన రుణ మొత్తాన్ని తిరిగి చెల్లించవలసిందిగా రుణగ్రహీతలకు డిమాండ్ నోటీసు జారీ చేసినారు. కానీ సదరు రుణగ్రహీతలు రుణ మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, సదరు రూల్స్‌లోని రూల్ 8తో చదువబడు సదరు చట్టములోని సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ దిగువ సంతకముదారు దిగువ వివరించబడిన ఆస్తిని **02 మార్చి, 2026న లాంఛనముగా స్వాధీనము** చేసుకోవడమైనదని రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి ఈ నోటీసు ద్వారా తెలియజేయడమైనది.

| రుణగ్రహీత పేరు మరియు చిరునామా | డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి మొత్తం |
|---|---|
| (1) **భాగ్య లక్ష్మి పొదిల @అలియాస్ పొదిల భాగ్య లక్ష్మి, భర్త యాదయ్య పి, తండ్రి సత్యనారాయణ**, వయస్సు: 41 సంవత్సరాలు, వృత్తి: స్వయం ఉద్యోగి, నివాసం: ప్లాట్ నెం. 90, ఇంటి నెం. 11-95/3/బి-1, గోకుల్ నగర్, ఇబ్రహీంపట్నం, రంగారెడ్డి జిల్లా-501506, బి/ఓ. "శ్రీ బాలాజీ మొబైల్ స్టోర్" యొక్క యజమాని, నెం. షాప్ నెం: 02, మంగళ్‌పల్లి క్రాస్ రోడ్, మంగళ్‌పల్లి, ఇబ్రహీంపట్నం, రంగారెడ్డి, & "భాగ్య లక్ష్మి కిరాణ & జనరల్ స్టోర్" వద్ద నెం. ప్లాట్ నెం: 17, గోకుల్ నగర్, ఇబ్రహీంపట్నం, రంగారెడ్డి, 9618716694, 9392479500, 8978089500. (2) **యాదయ్య పొదిల @అలియాస్ పొదిల యాదయ్య, తండ్రి మైసయ్య పి**, వయస్సు: 50 సంవత్సరాలు, వృత్తి: ప్రైవేట్ ఉద్యోగి, నివాసం: ప్లాట్ నెం: 90, ఇంటి నెం: 11-95/3/బి-1, గోకుల్ నగర్, ఇబ్రహీంపట్నం, రంగారెడ్డి జిల్లా-501506, 9618716694, 7995481988.3, 9705655945. (3) **జగన్ మోహన్ రెడ్డి పోరెడ్డి, తండ్రి యాదగిరి రెడ్డి పి**, వయస్సు: 49 సంవత్సరాలు, వృత్తి: స్వయం ఉద్యోగి, నివాసం: ప్లాట్ నెం. 59/1, ఇంటి నెం. 8-7-89/7/1/2/సి (లేదా) ఇంటి నెం. 8-7-89/7/1/2/సిఎన్, (లేదా) ఇంటి నెం. 8-7-89/7/1/2, చైతన్య నగర్, బి ఎన్ రెడ్డి, వనస్థలిపురం, హైదరాబాద్-500070, బి/ఓ. "రెడ్డి హోటల్", యొక్క యజమాని, నెం. మంగళ్‌పల్లి క్రాస్ రోడ్, ఇబ్రహీంపట్నం, హైదరాబాద్, 9000989242. ....రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీత/హామీదారు/చట్టబద్ధవారసులు | రూ. 49,27,736/- (రూపాయలు నలభై తొమ్మిది లక్షల ఇరవై ఏడు వేల ఏడు వందల ముప్పై ఆరు మాత్రమే) |

**VANASTF1903260010 - స్థిరాస్తి యొక్క వివరణ:** ఆస్తి యజమాని పేరు **పొదిల భాగ్య లక్ష్మి**, తనఖా పెట్టబడిన దస్తావేజు తేది **03.04.2019**, తనఖాపెట్టిన రిజిస్టర్డ్ డాక్యుమెంట్ నెం. **10414/2019**, **ఇబ్రహీంపట్నం** సబ్ రిజిస్ట్రార్ కార్యాలయములో రిజిస్టర్ చేయబడింది. సబ్ జిల్లా ఇబ్రహీంపట్నం, రంగారెడ్డి జిల్లా, ఇబ్రహీంపట్నం గ్రామపంచాయతీ మరియు (గ్రా॥ ఖాతాలు, ఇబ్రహీంపట్నం మం॥, భగాయత్ ఇబ్రహీంపట్నం (గోకుల్‌నగర్ కాలనీ) గ్రా॥ వద్ద సర్వే నెంలు. 1081 మరియు 1082 లలో 167 చ॥గ॥లు లేదా 139.633 చ॥మీ॥ల విస్తీర్ణము కలిగిన ఖాళీ ప్లాట్ నెం. 90 యావదాస్తి. **సరిహద్దులు: తూర్పు వైపు:** రోడ్డు, ప్రస్తుతం: 20' వెడల్పు రోడ్డు, **పడమర వైపు:** రోడ్డు, ప్రస్తుతం: 20' వెడల్పు రోడ్డు, **ఉత్తరం వైపు:** ప్లాట్ నెం. 89, ప్రస్తుతం: పొరుగువారి ఇల్లు, **దక్షిణం వైపు:** ప్లాట్ నెం. 91, ప్రస్తుతం: పొరుగువారి ఇల్లు.

ఈ నోటీసు ద్వారా సాధారణ ప్రజానీకాన్ని హెచ్చరించడమేమనగా ఎస్ఎఫ్ఎల్ వారి అధీకృత అధికారి పైన తెలిపిన స్థిరాస్తిని చట్టపరముగా లాంఛనముగా స్వాధీనం చేసుకున్నారు మరియు ఈ నోటీసు స్వీకరణ తరువాత ఎస్ఎఫ్ఎల్ వారి వ్రాతపూర్వక ముందస్తు అనుమతి లేకుండా ఈ నోటీసులో రెఫర్ చేయబడిన పైన తెలిపిన సెక్యూర్డ్ ఆస్తులను అమ్మకము ద్వారా బదిలీ చేయుట, లీజు ఇచ్చుట మరియు ఇతరత్రా లావాదేవీలు నిర్వహించుట/అన్యాక్రాంతం చేయుట నుండి రుణగ్రహీతలు లేదా ఎవరైన వ్యక్తులు నిషేధించబడినారు.

ప్రదేశం: హైదరాబాద్ — సం/- అధీకృత అధికారి
తేది: 02.03.2026 — శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

**బ్యాంక్ ఆఫ్ బరోడా / Bank of Baroda**
ROSAR బ్రాంచ్, నం. 3-5-822/5, మొదటి అంతస్తు, హైదర్‌గూడ మెయిన్ రోడ్, హైదర్‌గూడ, హైదరాబాద్ - 500029. ఫోన్ నం. 91 40 23421635 ఇ-మెయిల్ - vjahyd@bankofbaroda.co.in

**ఇ.-వేలం అమ్మకపు ప్రకటన స్థిరాస్తుల అమ్మకము కొరకు**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 6(2) & 8(6) నిబంధనలతో చదవబడుతూ స్థిరాస్తుల అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకపు ప్రకటన.

ఈ నోటీసు ద్వారా ప్రత్యేకించి రుణగ్రహీత(లు), హామీదారు(లు) మరియు తనఖాదారులు మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమేమనగా సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా/కుదువ పెట్టిన క్రింద తెలిపిన స్థిరాస్తులను **బ్యాంక్ ఆఫ్ బరోడా, ROSAR బ్రాంచ్, హైదరాబాద్** సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క అధీకృత అధికారి ద్వారా స్వాధీనము చేసుకొని, క్రింద తెలిపిన ఖాతాలకు సంబంధించి బకాయిలు వసూలుకొరకు క్రింద తెలిపిన ఆస్తిని **"ఎక్కడ ఎలా ఉందో", "ఏది ఎలా ఉందో" మరియు "ఏదైతే ఎలా ఉందో అది అలానే"** ప్రాతిపదికన బహిరంగ ఇ-వేలం ద్వారా అమ్ముటకు నిర్ణయించినారు. **రుణగ్రహీత/లు, హామీదారు/లు మరియు తనఖాదారు/లు సెక్యూర్డ్ ఆస్తుల / బకాయిల / రిజర్వుధర / ఇ-వేలం తేది & సమయం, ధరావత్తు, మరియు బిడ్ పెంపుదల మొత్తం క్రింది విధముగా ఉన్నవి.**

**రుణగ్రహీత/ హామీదారు/ తనఖాదారు పేర్లు : మెస్సర్స్ అలియాంజా డిస్ట్రిబ్యూటర్స్**, ప్లాట్ నెం. 10, సర్వే నెం. 29, మీర్ సాగర్, సాలార్జంగ్, బహదూర్‌పురా, హైదరాబాద్-500064.
**శ్రీ మహమ్మద్ హాజీ**, ఇ.నెం. 4-25-3/6/7, ఎస్‌ఓజి బౌలి, సులేమాన్ నగర్, రాజేందర్ నగర్, రంగారెడ్డి జిల్లా-500052. **మరియు** ఇ.నెం. 22-6-930/ఎ, పంజేషా, గుల్జార్ హౌస్, చార్మినార్, హైదరాబాద్ - 500002.
**శ్రీ మహమ్మద్ సఫ్వాన్**, ఇ.నెం. 4-25-3/6/7, ఎస్‌ఓజి బౌలి, సులేమాన్ నగర్, రాజేందర్ నగర్, రంగారెడ్డి జిల్లా-500052. **మరియు** ఇ.నెం. 22-6-930/ఎ, పంజేషా, గుల్జార్ హౌస్, చార్మినార్, హైదరాబాద్ - 500002.
**శ్రీ మహమ్మద్ కాజిమ్**, ఇ.నెం. 4-25-3/6/7, ఎస్‌ఓజి బౌలి, సులేమాన్ నగర్, రాజేందర్ నగర్, రంగారెడ్డి జిల్లా - 500052.
**శ్రీ మహమ్మద్ సద్దాం**, ఇ.నెం. 4-25-3/6/7, ఎస్‌ఓజి బౌలి, సులేమాన్ నగర్, రాజేందర్ నగర్, రంగారెడ్డి జిల్లా-500052. **మరియు** ఇ.నెం. 22-6-930/ఎ, పంజేషా, గుల్జార్ హౌస్, చార్మినార్, హైదరాబాద్ -500002.

స్థిరాస్తుల వివరణ: శ్రీ మహమ్మద్ హాజీ, తండ్రి మహమ్మద్ ఇక్బాల్, శ్రీ మహమ్మద్ సఫ్వాన్, తండ్రి మహమ్మద్ ఇక్బాల్, శ్రీ మహమ్మద్ కాజిమ్, తండ్రి మహమ్మద్ ఇస్మాయిల్ మరియు శ్రీ మహమ్మద్ సద్దాం, తండ్రి మహమ్మద్ ఇస్మాయిల్ పేరున ఉంది, తెలంగాణ, హైదరాబాద్, తాడ్‌బన్, మీర్ ఆలం ఫిల్టర్ దగ్గర ఉన్న 240.76 చ.మీ.లకు సమానమైన 288 చ.గ.ల విస్తీర్ణము గల ప్లాట్ నెం. 11పై ఇ.నెం. 19-4-273/11/1 వద్ద గల భవనము మరియు భూమి యావత్తు. **సరిహద్దులు: ఉత్తరం:** పొరుగువారి ఇంటి నెం. 19-4-273/10/1, **దక్షిణం:** పొరుగువారి ప్లాట్ నెం. 12పై ఇల్లు, **తూర్పు:** మెయిన్ రోడ్, **పడమర:** పొరుగువారి ఇల్లు. వాల్యూవేషన్ నివేదిక ప్రకారం వాస్తవ భూమి విస్తీర్ణం ( తేది 14.11.2025) - 255 చ.గ.లు.

స్వాధీనతా రకము: లాంఛన ప్రాయ
తెలిసినంతవరకు తాకట్టు రుణభారములు- ఒ.ఎస్/349/2023 సిసిసి హైదరాబాద్.
బ్యాంక్‌కు చెందిన బకాయి మొత్తము **తేది: 03.01.2026** నాటికి **రూ.3,72,75,950.09 (రూపాయలు మూడు కోట్ల డెబ్బై రెండు లక్షల డెబ్బై ఐదు వేల తొమ్మిది వందల యాభై మాత్రమే) + 04.02.2026** నుండి దానిపై తదుపరి వడ్డీ, వ్యయాలు, చార్జీలు మరియు ఖర్చులు అదనం.
**రిజర్వు ధర : రూ. 1,68,00,000/- (రూపాయలు ఒక కోటి అరవై ఎనిమిది లక్షలు మాత్రమే)**
**బయానా : రూ. 16,80,000/- (రూపాయలు పదహారు లక్షలు ఎనభై వేలు మాత్రమే)**
**బిడ్ పెంపుదల మొత్తం : రూ. 50,000/-**
**ఇ-వేలము తేది & సమయం : 24.03.2026న మ.01.00 గం.ల నుండి సా.05.00 గం.ల వరకు**
**ఆస్తి తనిఖీ తేది మరియు సమయం : 18.03.2026 ఉ॥ 11.00 గం.ల నుండి మ॥ 01.00 గం.ల వరకు**
**(అమ్మకం పూర్తి అయేవరకు ప్రతిసారి 10 ని॥ల కాల వ్యవధి పొడగింపుతో)**

**గమనిక:** అమ్మకము యొక్క వివరణాత్మక నియమనిబంధనల కొరకు సెక్యూర్డ్ క్రెడిటార్ అనగా బ్యాంక్ వెబ్‌లింక్ **https://www.bankofbaroda.in/e-auction** మరియు ఆన్‌లైన్ వేలం పోర్టల్ **Baanknet.com** ను రెఫర్ / సందర్శించవలెను. మరియు ఔత్సాయిక బిడ్డర్లు అధీకృత అధికారి ఫోన్ **నం. 91 40 23421635 & మొబైల్ నం. 8877171515** ను సంప్రదించవచ్చును.

తేది: 02.03.2026, — ( ప్రమోద్ కుమార్)
ప్రదేశము: హైదరబాద్, — చీఫ్ మేనేజర్ &అధీకృత అధికారి,

**SHRIRAM Finance**

**శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్**
హెడ్ ఆఫీస్: లెవల్-3, వాక్‌హార్డ్ టవర్స్, ఈస్ట్ వింగ్ సి-2 బ్లాక్, బాంద్రాకుర్లా కాంప్లెక్స్, (బాంద్రా ఈస్ట్), ముంబయి-400051, టెలి:022 4241 0400, 022 4060 3100, వెబ్‌సైట్:http://www.shriramfinance.in./auction. **బ్రాంచ్ ఆఫీస్ చిరునామా:** 19-20, 2వ అంతస్తు, కోటా కాంప్లెక్స్, ప్రశాంతి రెసిడెన్సీ పక్కన, మోడర్న్ హైస్కూల్ ఎదురుగా, మహబూబ్‌నగర్-509001.

**అమ్మకం గురించి తెలియజేస్తూ, రుణగ్రహీతకు నోటీసు (30 రోజుల నోటీసు) సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నందలి రూల్ 8(6)**

దిగువవారికి, రుణగ్రహీతల/హామీదారుల యొక్క వివరములు: **రుణగ్రహీత: 1. రవీందర్ లకావత్ తండ్రి ముని లకావత్**, వయస్సు:40 స., వృత్తి:ప్రైవేట్ వైద్యుడు, ఇం.నె.1-6-85/2/1, యాద్గేరి రోడ్, శాంతహావహస్ కాలనీ, ఈశ్వర్య నర్సింగ్ హోమ్ పక్కన, నారాయణపేట (పం॥&గ్రా॥&మం॥&జి.), పిన్:509210, ఫో.నె.9908297970. **2. సహ-రుణగ్రహీత/హామీదారు: అశ్విని రాథోడ్ భర్త రవీందర్ లకావత్**, వయస్సు:35 స., వృత్తి:గృహిణి, ఇం.నె.1-6-85/2/1, యాద్గేరి రోడ్, శాంతహావహస్ కాలనీ, ఈశ్వర్య నర్సింగ్ హోమ్ పక్కన, నారాయణపేట (పం॥&గ్రా॥&మం॥&జి.), పిన్:509210, ఫో.నె.8919972437. **3. హామీదారు: బాలాజీ రావు తండ్రి భాను దాస్**, వయస్సు:45 స., స్టీల్ వ్యాపారం, ఇం.నె.1-5-26/25, సింగర్ బేస్ స్ట్రీట్, నారాయణపేట (మం॥&జి.), పిన్:509210, ఫో.నె.9966699774.
**విషయం: NARAPTF2305270005 ఖాతాలో రవీందర్ లకావత్ (రుణగ్రహీత/హామీదారు)కి చెందిన ఆస్తి అమ్మకం.** సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 కింద **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్** కు రావలసిన బకాయి మొత్తం రాబట్టుకొనుటకు.
సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002లోని సెక్షన్ 13(2) కింద సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, నారాయణపేట - బ్రాంచ్** వారు నిర్దిష్ట సమయంలోగా బకాయిలు చెల్లించవలసినదిగా కోరుతూ **24.05.2025న** డిమాండ్ నోటీసు జారీచేసియున్నారు. మీరు నిర్దిష్ట కాలపరిమితిలోగా **రూ.31,73,957/- (రూపాయలు ముప్పై ఒక్క లక్షల డెబ్బై మూడు వేల తొమ్మిది వందల యాభై ఏడు మాత్రమే)** చెల్లించడంలో విఫలమైనందున అధికృత అధికారి & సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 8తో చదవబడే చట్టములోని సెక్షన్ 13(4) కింద సెక్యూర్డ్ ఆస్తులను తేది: **06.09.2025న లాంఛనముగా స్వాధీనం చేసుకున్నారు.**
కావున ఆన్‌లైన్ విధానం ద్వారా ఈ నోటీసు స్వీకరణ తేది నుండి 30 రోజుల తర్వాత బహిరంగ ఇ-వేలం నిర్వహించుట ద్వారా కింద తెలిపిన ఆస్తిని అమ్మకానికి అవసరమైనది. సర్వీస్ ప్రొవైడర్ వివరములు మరియు ఆస్తి యొక్క రిజర్వు ధరతోపాటు ఇ-వేలం తేది మరియు సమయమును, ఇ-వేలం నిర్వహించుట గురించి మీకు విడిగా తెలియజేయబడును.
అందుచేత ఒకవేళ అమ్మకం నోటీసు ప్రచురణ తేది కంటే ముందుగా **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్**కు చెందిన బకాయి మొత్తము, తదుపరి వడ్డీ, ధరలు, చార్జీలు మరియు వ్యయములతో మీరు చెల్లించినచో, ఆస్తి అమ్మకం కొరకు ఎటువంటి తదుపరి చర్యలను చేపట్టరు మరియు సదరు చట్టంలోని సెక్షన్ 13(8) కింద నిర్దిష్ట గడువులోగా మీ ఆస్తిని విడిపించుకొనుటకు గల లభ్యతను పొందవచ్చు.

**షెడ్యూల్ ఆస్తి:**
(**రవీందర్ లకావత్** పేరున తనఖాపెట్టబడినది. దస్తావేజు తేది:**27.05.2023**, డాక్యుమెంట్ నె.**3017/2023**, సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం, నారాయణపేట.)
**వివరణ పట్టిక-I**
**రవీందర్ లకావత్** పేరున: సర్వే నె.**473 భాగం & 474 భాగం**లో ప్లాట్ నె.**208**, విస్తీర్ణం **150.00 చ.గ.**, సాయినాథ్ కాలనీ, పల్లబుజ్రిగ్, నారాయణపేట జి. **సరిహద్దులు — తూర్పు వైపు:** ప్లాట్ నె.219, **పడమర వైపు:** 40' రోడ్డు, **ఉత్తర వైపు:** ప్లాట్ నె.207, **దక్షిణ వైపు:** ప్లాట్ నె.209.
**వివరణ పట్టిక-II**
**రవీందర్ లకావత్** పేరున: సర్వే నె.**474 భాగం & 474 భాగం**లో ప్లాట్ నె.**209**, విస్తీర్ణం **150.00 చ.గ.**, సాయినాథ్ కాలనీ, పల్లబుజ్రిగ్, నారాయణపేట జి. **సరిహద్దులు — తూర్పు వైపు:** ప్లాట్ నె.218, **పడమర వైపు:** 40' రోడ్డు, **ఉత్తర వైపు:** ప్లాట్ నె.208, **దక్షిణ వైపు:** ప్లాట్ నె.210.

**గమనిక:** "చైన్నైలోని NCLT వారి ఉత్తర్వుల ప్రకారం "శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్"ను "శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్"గా విలీనం చేయబడింది. తదనంతరం 30.11.2022 నాటి పేరు మార్పు సర్టిఫికేట్ ఆఫ్ ఇన్‌కార్పొరేషన్ ప్రకారం 30.11.2022 నుండి "శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్" పేరు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ గా మార్చబడింది."

తేది: 04.03.2026 — సం/- అధికృత అధికారి
ప్రదేశం: మహబూబ్‌నగర్ — శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్


## వ్యవసాయ పొలంలో జింక ప్రత్యక్షం

సిద్దిపేట : సిద్దిపేట జిల్లా కొండపాక మండలం వెలికట్ట శివారులోని ఓ వ్యవసాయ క్షేత్రంలో మంగళవారం సాయంత్రం జింక ప్రత్యక్షమైంది. అడవి నుంచి తప్పిపోయి వచ్చిన ఈ జింక, పెట్రోల్ బంకు వెనుక ఉన్న వరి పొలంలోని బురద మడిలో దిగబడిపోయింది. గమనించిన రైతులు వెంటనే అటవీశాఖాధికారులకు సమాచారం అందించారు.

# ఈ యుద్ధంతో ఆర్థిక సంక్షోభం తప్పదా?

సంపాదకీయం

వరుస యుద్ధాలు ప్రపంచ దేశాల ఆర్థిక వ్యవస్తను అతలాకుతలం చేస్తున్నాయి. భారత్ లాంటి పేదదేశం మరింత కుంగిపోయేలా చేస్తోంది. కరోనాతో మొదలైన దాడి ఇప్పుడు గల్ఫ్ యుద్ధంతో తారాస్థాయికి చేరుకుంది. ఇరాన్పై ఇజ్రాయిల్, అమెరికాల దాడితో చమురుత సంక్షోభంతో దారుణ పరిస్థితి మొదలు కానుంది. ఇది తరవాత క్రమంగా నిత్యాసవరాలు, కూరగాయలు, మందులపై పడనుంది. అన్నింటికీ మూలం చమురు కనుక ఈ యుద్ధంతో చమురు సంక్షోభం తప్పేలా లేదు. ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ దాడి భారత ఆర్థిక వ్యవస్థను తీవ్రంగా ప్రభావితం చేయనుంది. ఈ యుద్ధంతో చమురు ధరలు కొండెక్కి.. వాణిజ్య లోటు, ద్రవ్యోల్బణం భారీగా పెరిగే ప్రమాదం ఉందన్న ఆందోళన కలుగుతోంది. భారత ఆర్థిక వ్యవస్థపై ఈ యుద్ధ ప్రభావం తోణమే ప్రారంభమ వుతుందని పలువురు నిపుణులు అంచనా వేస్తున్నారు. ముఖ్యంగా ఈ సెగ సామాన్యులకు కూడా త్వరగానే తగలబోతోంది. హోర్ముజ్ జలసంధిని ఇరాన్ మూసివేయడంతో ఎగుమతులు, దిగుమతులు నిలిచిపోయాయి. హోర్ముజ్ జలసంధిని మూసివేయడం ద్వారా సరుకు రవాణా ఆగిపోవడం ఖాయం అయ్యింది. ఏతావాతా అది మన జేబులు చల్లుపెట్టడం, ధరలపై ప్రభావం చూపడం తద్వారా మన వంటింటికి కూడా తీవ్ర ఇబ్బందులను కలిగిస్తుందనడంలో సందేహం లేదు. మనకు అవసరమైన సోయా, సన్ ఫ్లవర్ వంటి వంట నూనెలు, పప్పు దినుసులను ఇతర దేశాల నుంచి భారీగా దిగుమతి చేసుకుంటున్నాం. అర్జెంటీనా, బ్రెజిల్, అమెరికా నుంచి సోయా ఆయిల్, ఉక్రెయిన్, రష్యాల నుంచి సన్ ఫ్లవర్ ఆయిల్ దిగుమతవుతున్నాయి .వంట నూనెలను తీసుకొచ్చే నౌకలు సూయజ్ కెనాల్, హోర్ముజ్ జలసంధి మీదుగా రావాలి. ఇరాన్ ఇప్పటికే హోర్ముజ్ జలసంధిని మూసి వేసింది. దీంతో వీటిని తీసుకొచ్చే నౌకలు మరింత దూరం ప్రయాణించి మన రేవులకు చేరాలి. దీంతో రవాణా ఖర్చులు భారీగా పెరిగి ధరల పెరుగుదల మీద తీవ్ర ప్రభావం పడనుంది. అలాగే ముడిచమురు దిగుమతుల ప్రభావం వల్ల వంట గ్యాస్ ధరలు కూడా భారీగా పెరిగే ప్రమాదం కనిపిస్తోంది. మనదేశం ప్రతి ఏటా 5`6 మిలియన్ టన్నుల మేర కందిపప్పు, పెసరపప్పు వంటి పప్పు ధాన్యాలను మయన్మార్, కెనడా, ఆఫ్రికా నుంచి దిగుమతి చేసుకుంటోంది. నిజానికి మనదేశంలో పప్పు దినుసులు విపరీతంగా పండుతున్నా ఎందుకనో దిగుమతులు చేస్తున్నాం. వీటిని దేశీయంగా పండిస్తున్నా ధరలు రావడం లేదు. రైతులను ప్రోత్సహించడం లేదు. కందులు, సోయా అమ్ముకోలేక ఏటా రైతులు నానా యాతన పడుతున్నా పాలకులు పట్టించుకోవడం లేదు. ఈ సందర్భంగా అయినా దేశీయ పంటలను ప్రోత్సహిస్తే మంచిది. పప్పులు, నూనె ధాన్యాలకు మన నేలలు అనుకూలం. ఇకపోతే ఇరాన్ ఆంక్షలతో హోర్ముజ్ జలసంధి స్థంభించిన కారణంగా వీటిని తీసుకొచ్చే నౌకలు కూడా మరో మార్గంలో ఎక్కువ దూరం ప్రయాణించాల్సి ఉంటుంది. ఫలితంగా రవాణా ఖర్చులు, బీమా ఖర్చులు భారీగా పెరిగి వాటి ప్రభావం రిటైల్ కొనుగోలుదారులపై పడుతుంది. అలాగే మనం వాడే జీడిపప్పు, పిస్తా, ఎండు ద్రాక్ష, ఆప్రికాట్ వంటి డ్రైఫ్రూట్స్, నట్స్ ధరలు కూడా భారీగా పెరిగే ప్రమాదముంది. వీటిని ఎక్కువగా ఇరాన్, అఫ్గానిస్థాన్ నుంచే దిగుమతి చేసుకుంటున్నాం. ఇరాన్ యుద్ధంలో తలమునకలై ఉంది. మరోవైపు అఫ్గనిస్థాన్ కూడా పాకిస్థాన్‌తో తలపడుతోంది. ఈ నేపథ్యంలో వీటి దిగుమతులు కూడా ప్రభావితమవుతాయి. హోర్ముజ్ జలసంధిపై ఆంక్షలు తొలగితే కొంత ఊపిరిపీల్చుకోగలుగుతారు. నిజానికి దేశంలో పంటలు పండుతున్నా దిగుమతులు విపరీతంగా చేసుకుం టున్నాం. దిగుమతులపై ఆంక్షలు విధిస్తే దేశీయంగా మన ఉప్పులు, పప్పులు కొనుగోలు చేసుకోవచ్చు. రైతులను ఈ దిశగా ప్రోత్సహించే చర్యలు కరువయ్యాయి. దిగుమతుల దాడుల కారణంగానే ప్రపంచ వ్యాప్తంగా ఎన్నో దేశాలతో పాటు భారత్‌నూ పేదరికం పట్టి పీడిస్తోంది. 147కోట్ల దేశ జనాభాలో నేటికీ 28 శాతం మంది పేదరికంలోనే మగ్గుతున్నారని ఇటీవలి అనేక నివేదికలు వెల్లడిస్తున్నాయి. భారత్ పేద దేశం కాదని, భారతీయులే పేదవారనే అభిప్రాయం ఉంది. పాలకుల దృష్టి లోప కారణంగా మనదేశంలో పేదలు ఎదగడం లేదు. నిత్యావసరాలు వారికి అందడం లేదు. ఔషధాల ధరలు విపరీతంగా పెరిగాయి. విద్య, వైద్యం అందకుండా పోతోంది. వీటి గురించి పాలకులు ఆలోచన చేయడం లేదు. ఇప్పుడు యుద్ధం పుణ్యమా అని అన్న రకాల వస్తువుల ధరలు పెరగడం ఖాయంగా కనిపిస్తోంది. డబ్బున్న పాలకులు ఉండడం వల్ల వారికి పేదరికం అర్థం కావడం లేదు. పేదరికం సామాజిక రుగ్మతగా గుర్తించడం లేదు. ఆకలి, జీవన ఒత్తిళ్లు ఒక కుటుంబాన్ని ఎలా నిస్తేజంగా మార్చుతాయో, నిశ్శబ్దంగా వారి ప్రాణాలనే ఎలా మింగేస్తున్నాయో ఆయా సందర్భాల్లో జరుగుతున్న అనేకానేక ఆత్మహత్యలు ధృవీకరిస్తున్నాయి. బ్రిటిష్ పాలన నాటికంటే ఆర్థిక అసమానతలు తీవ్రంగా పెరిగాయని అనేక నివేదికలు వెల్లడిస్తున్నాయి. దేశ సంపదలో సగానికి పైగా సంపద కేవలం 10శాతం మంది కుబేరుల దగ్గర పోగయ్యింది. మోడీ పాలనలో రూపాయి విలువ చరిత్రలో కనివిని ఎరుగనంత పతనావస్థకు దిగజారింది. పేదలు మరింత పేదలుగా కావడానికి, మధ్య తరగతి వర్గం పేదరికంలోకి జారిపోవడానికి ప్రధానకారణం వ్యవసాయ క్షీణత, నిరుద్యోగం, విద్య, వైద్యం అత్యంత ఖరీదైనవిగా మారడం అని నిపుణులు చెబుతున్నారు. ఈ దశలో మనం సంస్కరణలకు దిగాలి. ఆహారా ధాన్యాల దిగుమతులను తగ్గించుకోవాలి. దేశీయంగా ప్రోత్సాహకాలు ఇవ్వాలి. దేశీయ వస్తువులను వాడాలనడం కాదు..దేశీయ ఆహారాలనే వాడలనే నినాదం రావాలి. ఈ యుద్ధంతో అయినా పాలకుల ఆలోచనా తీరు మారాలి. లేకుంటే సంక్షోభంలో కూరుకుపోవడం ఖాయం. అభివృద్ధి చెందుతున్న భారత్ వంటి దేశాల్లో ఆర్థిక అసమానతలు, నిరుద్యోగం, సామాజిక సమస్యలు పేదరికానికి కారణమౌతున్నాయి. ఇవి ఒక దానితో ఒకటి ముడిపడి వుంటాయి. గత కొన్ని దశాబ్దాలుగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పేదరిక నిర్మూలనకు అనేక ప్రణాళికలు రూపొందిస్తున్నా వాటి ఫలాలు, ఫలితాలు పేదలకు చేరడంలేదు. కారణం అవి సరిగా లేకపోవడం లేదా, అమలులో లోపాలు ఉండడమే కారణంగా చూడాలి. ప్రపంచ యుద్ధాలతో మనం మారాలి. స్వయం సమృద్ధి దిశగా నడవాలి. సంక్షోభాలను ఎదుర్కొనేలా నిలబడగాలి. అప్పుడే దేశం ఆర్థికంగా నిలబడుతుంది.

# ఇరాన్ నేతగా ఖమేనీ కుమారుడు ముజ్తబా?



## అధికార మార్పిడి జరిగిందని ప్రచారం అధికారికంగా వెల్లడించడమే తరువాయి

టెహ్రాన్,మార్చి4(నినాదం):

**అమెరికా`ఇజ్రాయెల్ సంయుక్త దాడుల్లో సుప్రీం లీడర్ ఆయతుల్లా అలీఖమేనీ మరణించడంతో ఇరాన్ తదుపరి నాయకత్వంపై సందిగ్ధం నెలకొంది. ఎవరు పగ్గాలు అందుకుంటారన్న చర్చలో ఖమేనీ కుమారుడే ముందువరసలో ఉన్నట్లు సమాచరం. ఇప్పుడా పాలనా పగ్గాలను ఖమేనీ కుమారుడు ముజ్తబా హాళస్సేనీ ఖమేనీకి అప్పగించినట్లు వార్తలు వెలువడుతున్నాయి. గతంలో ప్రభుత్వ పదవిని నిర్వహించిన అనుభవమేదీ లేని ముజ్తబా.. త్వరలోనే సుప్రీంలీడర్ గా బాధ్యతలు చేపట్టనున్నట్లు సమాచారం. ఆయతుల్లా అలీ ఖమేనీ రెండో కుమారుడే ముజ్తబా. 1969లో ఇరాన్‌లోని మషాద్‌లో జన్మించారు. ముజ్తబా పదేళ్ల వయసులోనే ఇరాన్ రాజు మహమ్మద్ రెజా పహ్లవీకి వ్యతిరేకంగా 1979లో ఇస్లామిక్ విప్లవం జరిగింది. ఆ సమయంలో ఖమేనీ కుటుంబం రాజకీయంగా ఎదిగింది.**

ఆ తర్వాత వీరి కుటుంబం టెహ్రాన్‌లో స్థిరపడింది. కోమ్‌లోని సెమినరీస్‌లో మత విద్యను అభ్యసించిన ముజ్తబా `లకెరికల్ ర్యాంక్‌కు చేరుకున్నారు. కానీ, అత్యున్నత ర్యాంక్ అయిన ఆయతుల్లాను అందుకోలేకపోయారు. అయినా సుప్రీంలీడర్ కార్యాలయంలో అత్యంత ప్రభావవంతమైన వ్యక్తిగా మారారు.1980ల్లో జరిగిన ఇరాన్`ఇరాక్ యుద్ధంలో ముజ్తబా పాల్గొన్నాడు. ఆ అనుభవమే ఇరాన్ సైన్యానికి ఆయనను దగ్గర చేసింది. ఇస్లామిక్ రెవల్యూషనరీ గార్డ్ కోర్ (ఐఆర్‌జీసీ)తో ఆయనకు బలమైన సంబంధాలు ఉన్నాయి. ముజ్తబాకు సుప్రీం పదవి దక్కడానికి ఇదీ ఓ కారణమై ఉండొచ్చని రాజకీయ విశ్లేషకులు చెబుతుంటారు. సాధారణంగా సుప్రీంలీడర్ నియామకాన్ని చేపట్టేందుకు 88 మంది షియా మత పెద్దలతో కూడిన కమిటీ (అసెంబ్లీ ఆఫ్ ఎక్స్‌పర్ట్స్) ఉంటుంది. ఇందులో సభ్యులను ప్రత్యక్ష ప్రజా ఓటింగ్ ద్వారా ఎన్నుకుంటారు. వారసత్వ రాజకీయాలను ప్రోత్సహించడం మత సిద్ధాంతాలకు విరుద్ధమని ఈ కమిటీ భావిస్తుంది. ఈ క్రమంలోనే ప్రస్తుతం ముజ్తబా నియామకానికి ఈ కమిటీలోని కొందరు సుముఖంగా లేరని, కానీ ఐఆర్‌జీసీ ఒత్తిడితోనే ఆయనకు పగ్గాలు అప్పగించేందుకు నిర్ణయం తీసుకున్నారని సమాచారం. ముజ్తబా ఇప్పటివరకు ఇరాన్‌లో అధికారిక పదవులేవీ చేపట్టలేదు. బహిరంగ ప్రసంగాల్లోనూ అరుదుగా కన్పించేవారు. అయినా రాజకీయ నియామకాలు, పాలనాపరమైన నిర్ణయాల్లో తెర వెనుక కీలక పాత్ర పోషించినట్లు సమాచారం. ముజ్తబా ఖమేనీపై 2019లో అమెరికా ఆంక్షలు విధించింది. అయినా ఆయన ప్రపంచవ్యాప్తంగా సంపన్న సామ్రాజ్యాన్ని ఏర్పాటుచేయడమే గాక.. పశ్చిమ మార్కెట్లలో బిలియన్ డాలర్ల పెట్టుబడులు పెట్టినట్లు గతంలో పలు కథనాలు వెలువడ్డాయి. ముజ్తబా నికర సంపద ఎంతనే దానిపై స్పష్టత లేదు. కానీ, ప్రపంచవ్యాప్తంగా పలు దేశాల్లో ఆయనకు పెట్టుబడులు ఉన్నాయట. స్విస్ బ్యాంకు ఖాతాల్లో పెద్దఎత్తున డిపాజిట్లతో పాటు.. బ్రిటన్‌లో 138 మిలియన్ డాలర్ల విలువైన లగ్జరీ ప్రాపర్టీ ఆయన పేరు మీద ఉన్నట్లు సమాచారం. ఇరాన్ సంప్రదాయ వాద రాజకీయ నాయకుడు ఘోలమ్ అలీ కుమార్తె జహ్రాను ముజ్తబా 2004లో వివాహం చేసుకున్నారు. వీరికి ముగ్గురు పిల్లలు. వీరి కుటుంబం గురించి బయటి ప్రపంచానికి పెద్దగా తెలియదు. అయితే, ఇటీవల ఇజ్రాయెల్`అమెరికా జరిపిన సంయుక్త దాడుల్లో ముజ్తబా భార్య మృతి చెందినట్లు తెలుస్తోంది. దీనిపై అధికారిక సమాచారం లేదు. ఈ దాడుల్లో ఆయతుల్లా అలీ ఖమేనీతో పాటు ఆయన భార్య, కుమార్తె, అల్లుడు, మనవడు కూడా మరణించినట్లు సమాచారం.

### ఇరాన్ రహస్య భూగర్భ అణు ప్రాజెక్ట్ ధ్వంసం

ఇరాన్‌పై ఇజ్రాయెల్ దాడులు మరింత తీవ్రతరం చేసింది. ఈ క్రమంలోనే ఇరాన్ రహస్య భూగర్భ అణుప్రాజెక్టును తమ దళాలు ధ్వంసం చేసినట్లు ఇజ్రాయెల్ రక్షణ దళం ప్రకటించింది. టెహ్రాన్ సరిహద్దుల్లోని మింజాదెహైలో రహస్యంగా ఏర్పాటుచేసిన న్యూక్లియర్ కేంద్రం కాంపౌండ్‌పై దాడి చేసినట్లు ఐడీఎఫ్ అధికార ప్రతినిధి డెఫ్రిన్ తెలిపారు. ఈ కేంద్రంలో శాస్త్రవేత్తలు రహస్యంగా పనిచేస్తున్నట్లు సమాచారం అందిందన్నారు. 2025లో అమెరికా దాడుల తర్వాత ఇరాన్ తన అణు కార్యక్రమాన్ని ఇక్కడికి మళ్లించినట్లు పేర్కొన్నారు. గతేడాది జూన్‌లో తాము ఇరాన్‌పై 'ఆపరేషన్ రైజింగ్ లయన' పేరుతో 12 రోజుల పాటు దాడులు చేసిన విషయాన్ని డెఫ్రిన్ ప్రస్తావించారు. ఆ సమయంలో వాడిన మందుగుండు సామగ్రి కంటే ఎక్కువ పేలుడు పదార్థాలను ఈ నాలుగు రోజుల్లో ఇరాన్‌పై ప్రయోగించినట్లు తెలిపారు. గతంలో తాము ఇరాన్ అణుస్థావరాలను ధ్వంసం చేసినప్పటికీ ఆ దేశం అణు కార్యకలాపాలను ఆపకుండా.. అణ్వాయుధాలను అభివృద్ధి చేస్తోందని ఆగ్రహం వ్యక్తంచేశారు. వాటిని టెహ్రాన్ శివార్లలోని రహస్య భూగర్భ స్థావరంలో భద్రపరిచిందని తమకు కచ్చితమైన సమాచారం రావడంతో ఆ ప్రాంతాన్ని లక్ష్యంగా చేసుకున్నామన్నారు. యుద్ధం ప్రారంభమైనప్పటి నుంచి ఇజ్రాయెల్ వైమానిక దాడుల్లో ఇరాన్‌కు చెందిన 300 క్షిపణి లాంచర్‌లను తాకాయని ఐడీఎఫ్ అధికార ప్రతినిధి వెల్లడించారు. ఆ దేశంలోని బాలిస్టిక్ క్షిపణి శ్రేణులు, వైమానిక రక్షణ వ్యవస్థలపై తమ వైమానిక దళాలు దాడులు కొనసాగిస్తున్నాయన్నారు. ఇజ్రాయెల్ చేపట్టిన తాజా దాడులకు సంబంధించిన దృశ్యాలను ఐడీఎఫ్ సోషల్ మీడియాలో షేర్ చేసింది.

### మోడీ పర్యటనలకు దాడులకు లింకేంటి

ఇరాన్ `ఇజ్రాయెల్ దేశాల మధ్య గత ఐదు రోజుల నుంచి యుద్ధం నడుస్తోంది. ఫిబ్రవరి 28వ తేదీన ఇజ్రాయెల్, అమెరికా దళాలు సంయుక్తంగా ఇరాన్‌పై బాంబు దాడులు చేశాయి. ఇరాన్ నాయకులే లక్ష్యంగా టెహ్రాన్‌లోని 30 చోట్ల బాంబు దాడులు జరిగాయి. ఈ దాడుల్లో ఇరాన్ సుప్రీం లీడర్ ఆయతుల్లా అలీ ఖమేనీ, ఆయన భార్య, కూతురు, అల్లుడు, మనవడు ప్రాణాలు కోల్పోయారు. శనివారం జరిగిన దాడుల్లో ఖమేనీ చనిపోగా.. మరుసటి రోజు ఈ విషయాన్ని ఇరాన్ అధికారికంగా ప్రకటించింది. ఇజ్రాయెల్, అమెరికాలపై ప్రతి దాడులకు దిగింది. ఖమేనీ మృతి చెందినా ప్రధాని మోడీ స్పందించడం లేదని, ఖండించడం లేదని విపక్ష పార్టీలు నిలదీస్తున్నాయి. మోడీ తీరువల్ల భారత్ పరువు పోయిందని గగ్గోలు పెడుతున్నాయి. ఇరాన్‌పై ఇజ్రాయెల్ దాడి చేయడానికి రెండు రోజుల ముందు భారత ప్రధాని నరేంద్ర మోదీ ఇజ్రాయెల్‌లో పర్యటించారు. ఫిబ్రవరి 25, 26 తేదీల్లో రెండు రోజుల పాటు మోదీ పర్యటన సాగింది. మోదీ పర్యటన ముగిసిన సరిగ్గా రెండు రోజులకు.. ఫిబ్రవరి 28వ తేదీన ఇజ్రాయెల్.. ఇరాన్‌పై దాడి చేసింది. ఈ విషయం ప్రపంచ వ్యాప్తంగా తీవ్ర చర్చనీయాంశంగా మారింది. సోషల్ మీడియాలో పలు పుకార్లు షికార్లు చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో భారత్‌లో ఇజ్రాయెల్ రాయబారి రూవెన్ అజర్ ప్రపంచ వ్యాప్తంగా జరుగుతున్న చర్చ, సోషల్ మీడియా ప్రచారాలపై స్పందించారు. రూవెన్ అజర్ మాట్లాడుతూ.. 'అదొక ఆపరేషనల్ అవకాశం మాత్రమే. ప్రధాని మోదీ వెళ్లిపోయిన తర్వాత ఆ అవకాశం వచ్చింది. మోదీ పర్యటన సందర్భంగా ఆయనతో దేశాభివృద్ధి గురించి మాత్రమే మాట్లాడాము. ఈ విషయం గురించి ఆయనతో చర్చించలేదు. దాడులు చేస్తామని ఆ సమయానికి మాకు కూడా తెలీదు. మోదీ వెళ్లిపోయిన తర్వాత ఇరాన్‌పై దాడి చేయాలా? వద్దా? అన్నదానిపై నిర్ణయం తీసుకోవడానికి రెండు రోజుల సమయం పట్టింది. ఇరాన్‌పై దాడులకు ఫిబ్రవరి 28వ తేదీ ఉదయం సెక్యూరిటీ కేబినెట్ ఆమోదం తెలిపింది. ఆ తర్వాతే దాడులు జరిపాము. దాడులకు చాలా కాలం ముందునుంచే మేము అమెరికాతో సంప్రదింపులు జరుపుతూ ఉన్నాము. సరైన సమయం కోసం ఎదురు చూస్తూ ఉన్నామని చెప్పుకొచ్చారు. మోదీ పర్యటనలో యుద్ధం గురించి ఎందుకు మాట్లాడుతామని అన్నారు.

### శ్రీలంక తీరంలో ఇరాన్ నౌకపై దాడి

ఇజ్రాయెల్`అమెరికా కూటమి, ఇరాన్ మధ్య యుద్ధంతో ఉద్రిక్తతలు కొనసాగుతున్న వేళ శ్రీలంక దక్షిణ తీరంలో ఇరాన్‌కు చెందిన నౌకపై జలాంతర్గామి దాడి జరిగింది. ఈ దాడిలో 101 మంది



గల్లంతయ్యారు. మరో 78 మంది గాయపడినట్టు శ్రీలంక నేవీ, రక్షణ మంత్రిత్వ శాఖ వర్గాలు బుధవారంనాడు తెలిపాయి. వీరిలో 32 మంది పరిస్థితి తీవ్రంగా ఉందని పేర్కొన్నాయి. కాగా, 180 మందితో ఉన్న ఐఆరఐఎస్ దేనా నౌక మునిగిపోతున్నట్టు తమకు సమాచారం రావడంతో వెంటనే సహాయక సిబ్బందిని రంగంలోకి దించినట్టు విదేశాంగ మంత్రి విజిత హెరాథ్ తెలిపారు. నౌక వేగంగా మునిగిపోతున్న సమయంలో 32 మందిని సిబ్బంది రక్షించారు. గాలె నగర సమీపంలో దక్షిణ తీరానికి కొద్ది దూరంలో ఈ దాడి జరిగింది. క్షతగాత్రులను గాలేలోని స్థానిక ఆసుపత్రికి తరలించారు. సబ్‌మెరైన్‌తో దాడి జరిపిందెవరనేది వెంటనే వెల్లడికాలేదు. ఐఆరఐఎస్ దేనా నౌక విశాఖపట్నంలో జరిగిన నావికా విన్యాసాల్లో పాల్గొని తిరిగి వస్తుండగా ఈ ఘటన జరిగినట్టు తెలుస్తోంది.

### ఐదోరోజూ పరస్పర దాడులు

ఇరాన్, అమెరికా`ఇజ్రాయెల్ సంయుక్త కూటమి మధ్య యుద్ధం ఐదోరోజైన బుధవారంనాడు మరింత తీవ్రమైంది. దీంతో మధ్యప్రాచ్యంలో ఉద్రిక్తతలు అంతకంతకూ పెరుగుతున్నాయి. ఇరాన్ క్షిపణి లాంచర్లు, ఆయుధ ఫ్యాక్టరీలను టార్గెట్ చేస్తూ ఇజ్రాయెల్ దాడులు జరుపుతోంది. ఇరాన్‌లోని ఉర్మియా, కెర్మాన్‌షా నగరాలకు కూడా దాడులను విస్తరించింది. తూర్పు టెహ్రాన్‌లో భారీ పేలుడు శబ్దాలు వినిపిస్తున్నాయి. ఇదే సమయంలో ఇజ్రాయెల్‌తో సహా గల్ఫ్ దేశాల్లోని అమెరికా సైనిక స్థావరాలపై డజన్ల కొద్దీ బాలిస్టిక్ క్షిపణులు, డ్రోన్లతో ఇరాక్ దాడులు కొనసాగిస్తోంది. ఇరాన్ క్షిపణులు సౌదీలోని ఎంబసీని, దుబాయ్‌లోని యూఎస్ కాన్సలేట్‌ను ఢీకొట్టాయి. ఖతార్‌లోని అల్ ఉదేద్ ఎయిర్‌బేస్‌పై కూడా ఇరాన్ క్షిపణి దాడి జరిగింది. కెర్మాన్ సిటీ శివార్లలో ఇజ్రాయెల్‌కు చెందిన హెర్మేస్ డ్రోన్‌ను కూల్చేసినట్టు కెర్మాన్ ప్రావిన్స్‌లోని ఐఆర్‌జీసీ ప్రాంతీయ విభాగం తెలిపింది. గత 24 గంటల్లో మూడు హెర్మేస్ డ్రోన్‌లను కూల్చేసినట్టు ప్రకటించింది. మధ్యప్రాచ్యంలోని ఇరాక్ 'ఎర్బిల్ బేస', కువైట్‌లోని అలీ అల్ సలేమ్ ఎయిర్‌బేస్, అరిఫ్‌జాన్ ఎయిర్ బేస్ సహా అమెరికా సైనిక స్థావరాలపై ఇంతవరకూ 230 డ్రోన్లు పేల్చినట్టు తెలిపింది. ఇజ్రాయెల్ గత శనివారంనాడు టెహ్రాన్‌పై దాడులు ప్రారంభించినప్పటి ఇంతవరకూ ఇరాన్‌లో 800 మంది వరకూ ప్రాణాలు కోల్పోయినట్టు అధికారులు చెబుతున్నారు. కాగా, ఐదు రోజుల్లో ఇరాన్‌లోని 1,700 లక్ష్యాలపై దాడులు చేసినట్టు యునైటెడ్ స్టేట్స్ సెంట్రల్ కమాండ్ తెలిపింది. వీటిలో నావికాదళ నౌకలు, సబ్‌మెరీన్లు, యాంటీ షిప్ క్షిపణి వ్యవస్థలు, కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్లు కూడా ఉన్నాయని వెల్లడించింది. కాగా, ఇజ్రాయెల్ దాడుల్లో మరణించిన ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అల్ ఖమేనీకి ప్రజలు బుధవారం రాత్రి నుంచి మూడు రోజులు నివాళులు అర్పించనున్నాయి. పేటికలో ఉంచిన ఆయన మృతదేహాన్ని టెహ్రాన్‌లోని ప్రార్థనా మందిరంలో ఉంచనున్నారు.

# మండలిని కుదిపేసిన తిరుమల లడ్డూ వ్యవహారం

**మంత్రి అచ్చన్న క్రిస్టియన్ వ్యాఖ్యలపై మండిపడ్డ వైసిపి**

**స్పీకర్ పోడియం వద్ద ఆందోళనకు దిగిన వైసిపి సభ్యులు**

**అచ్చన్న క్షమాపణలు చెప్పాలని డిమాండ్**

**స్పీకర్ మోషేస్ రాజుకు మంత్రి అచ్చన్న క్షమాపణలు**

**గందరగోళం మధ్య వాయిదా..తిరిగి నేటికిల సభ వాయిదా**

అమరావతి :

ఏపీ శాసనమండలిలోగందరగోళ పరిస్థితి నెలకొనడంతో చైర్మన్ మోషేన్ రాజు సభను గురువారానికి వాయిదా వేశారు. తిరుమల లడ్డూ వ్యవహారంపై తీవ్ర వాదోపవాదాలు నెలకొన్నాయి. ఈక్రమంలో బీజేపీ ఎమ్మెల్సీ సోము వీర్రాజు మాట్లాడుతుండగా వైసీపీ సభ్యులు ఆందోళనకు దిగారు. చైర్మన్ పోడియం ఎక్కి నినాదాలు చేయడంతో సభలో గందరగోళం నెలకొంది. అంతకముందు.. తిరుమల లడ్డూ ప్రసాదం విషయంలో రగడ చోటుచేసుకుంది. మాజీ సీఎం జగన్‌ను క్రిస్టియన్ అంటూ మంత్రి అచ్చెన్నాయుడు చేసిన వ్యాఖ్యలపై వైసీపీ సభ్యులు ఆందోళకు దిగారు. దీంతో సభను ఒకసారి వాయిదా వేశారు చైర్మన్. తిరిగి మొదలైన తర్వాత కూడా.. జగన్‌కు క్షమాపణ చెప్పాలని వైసీపీ సభ్యులు నినాదాలు చేశారు. మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ.. 'జగన్‌ను నేను క్రిస్టియన్ అని అన్నాను, ఆ మాటకు కట్టుబడి ఉన్నాను' అని స్పష్టం చేశారు. జగన్ క్రిస్టియన్ కాదని చెప్పమనండి అంటూ సవాల్ విసిరారు. 'టీవీలో చూసి ఉంటారు కదా జగన్... కాదని చెప్పమనండి' అని మంత్రి అన్నారు. జగన్ సీఎంగా ఉన్నప్పుడు కుటుంబంతో తిరుమల దర్శనానికి ఎందుకు రాలేదని నిలదీశారు. వైసీపీ సభ్యులు సిగ్గు లేకుండా మాట్లాడుతున్నారని మంత్రి అచ్చెన్నాయుడు మండిపడ్డారు. దీంతో వైసీపీ సభ్యులు పోడియం వద్దకు వచ్చి జగన్‌కు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ క్రమంలో తిరుమల లడ్డూ ప్రసాదంలో కల్తీ నెయ్యి వ్యవహారం తీవ్ర వివాదంగా మారి.. పాలక, ప్రతిపక్షాల మధ్య ఆరోపణలు, విమర్శలు కొనసాగుతుండగా.. రచ్చకు దారితీసింది.. లడ్డూ అంశంపై చర్చ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు.. వైఎసఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్. మండలి చైర్మన్ మోషేన్ రాజు ఇద్దరు క్రిష్టియన్స్ అంటూ వ్యాఖ్యానించారు. అయితే, అచ్చెన్నాయుడు వ్యాఖ్యలపై అభ్యంతరం వ్యక్తం చేశారు చైర్మన్ మోషేన్‌రాజు.. తాను క్రిస్టియన్ కాదని చెప్పారు.. తాను హిందువునని తెలిపారు మండలి చైర్మన్.. అంతేకాదు.. తనను క్రిస్టియన్ గా మార్చాలని చూస్తున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.. ఈ వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవడమే కాకుండా.. అచ్చెన్నాయుడు క్షమాపణలు చెప్పాలని వైసీపీ సభ్యులు డిమాండ్ చేశారు.. దీంతో, శాసన మండలిలో గందరగోళ పరిస్థితి ఏర్పడింది.. ఈ సందర్భంగా మళ్లీ మాట్లాడిన మంత్రి అచ్చెన్నాయుడు.. తాను మండలి చైర్మన్ క్రిస్టియన్ అనుకున్నాను.. ఆయన తాను హిందువును అని చెప్పారు.. అందుకే నా వ్యాఖ్యలు వెనక్కు తీసుకుంటున్నాను అన్నారు.. మండలి చైర్మన్ కు తప్పు అయ్యిందని ఒప్పుకుంటున్నా అన్నారు అయినా, మండలిలో మంటలు తగ్గలేదు.. మొత్తంగా క్రిస్టియన్స్ వ్యవహారంలో మండలిలో రచ్చగా రేపగా.. మంత్రి అచ్చెన్నాయుడు తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకున్నా.. పరిస్థితి అదుపులోకి రాకపోవడంతో కాసేపు శాసన మండలి వాయిదా పడింది.. ఈ సమయంలో బీజేపీ ఎమ్మెల్సీ సోము వీర్రాజు ప్రసంగించారు. వైసీపీ సభ్యులను ఉద్దేశించి మాట్లాడుతూ వారిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. 'రూ.320లకు కిలో ఆవు నెయ్యి ఎక్కడైనా దొరుకుతుందా?' అని ప్రశ్నించారు. వీళ్లు హిందువులు ఎలా అవుతారంటూ వైసీపీ సభ్యులను ఉద్దేశించి అన్నారు. రూ.320లకు ఆవు నెయ్యి కొనాలని అడుగుతున్న వైసీపీ సభ్యులు.. ఎమ్మెల్సీలు ఎలా అయ్యారని నిలదీశారు. వైసీపీ సభ్యులు ఆందోళనకు దిగడంతో సభలో గందరగోళం నెలకొంది. దీంతో చైర్మన్ సభను గురువారానికి వాయిదా వేశారు.

# ప్రయోగశాలలు లేని చదువు.. ప్రయోజనం లేని పట్టా!

## మార్పు కోరుతున్న భారతీయ విద్యా వ్యవస్థ

భారతదేశంలోని ప్రతిష్టాత్మక విశ్వవిద్యాలయాల నుండి సామాన్య కళాశాలల వరకు నేడు ఒక రకమైన నిశ్శబ్ద ఆందోళన గూడుకట్టుకుంది. ఏటా లక్షలాది మంది విద్యార్థులు స్నాతకోత్సవాల్లో ఎంతో గర్వంగా పట్టాలను అందుకుంటున్నారు. కన్నవారి కళ్లలో మెరిసే ఆనందం, రేపటిపై పెట్టుకున్న ఆశలు ఆ పట్టా కాగితంపై సంతకాలతో ముడిపడి ఉంటాయి. కానీ దురదృష్టవశాత్తూ, ఆ పట్టా చేతికి అందడమే విద్యా వ్యవస్థకు మరియు ఉపాధి మార్కెట్‌కు మధ్య ఉన్న భారీ అగాధానికి ఆరంభంగా మారుతోంది. దేశం తన భవిష్యత్తు కోసం, యువశక్తి కోసం వేల కోట్ల రూపాయలు వెచ్చిస్తున్నప్పటికీ, చదువుకున్న యువత సరైన పని దొరకక, దొరికిన పనిలో ఇమడలేక సతమతమవుతోంది. ఇది కేవలం ఒక ఆర్థిక సమస్య మాత్రమే కాదు, భారతీయ విద్యా వ్యవస్థ పునాదుల్లో ఉన్న లోపాన్ని ఎత్తిచూపే నమ్మక సంక్షోభం. ప్రస్తుతం ప్రపంచంలోనే అతిపెద్ద ఉన్నత విద్యా వ్యవస్థల్లో ఒకటిగా మన దేశం నిలుస్తోంది. కళాశాలల సంఖ్య పెరగడం, మారుమూల ప్రాంతాలకు కూడా విద్య చేరువ కావడం అభినందనీయమే అయినా, ఈ పరిమాణాత్మక పెరుగుదల నాణ్యతా ప్రమాణాలతో కూడిన ఫలితాలను ఇవ్వడంలో విఫలమవుతోంది. ఇటీవల వెలువడిన గణాంకాలు మనల్ని విస్మయానికి గురిచేస్తున్నాయి. తప్ప, సమాజంలో ఒక పనిని బాధ్యతాయుతంగా నిర్వహించడానికి కావాల్సిన నైపుణ్యాలను నేర్పించడం లేదు. పట్టభద్రులలో సగం కంటే ఎక్కువ మంది పరిశ్రమల ప్రమాణాలకు ఏమాత్రం సరిపోవడం లేదన్నది కాదనలేని సత్యం. డిగ్రీలు ఉన్నా, ఆధునిక పని వాతావరణానికి యువత సిద్ధంగా లేకపోవడం మన విద్యా విధానంలోని డొల్లతను చాటుతోంది. మన విశ్వవిద్యాలయాలు నేడు ఒక రకమైన ఏకాంత ద్వీపాల్లా మారిపోయాయి. అవి కేవలం బోధన, పరీక్షల నిర్వహణ, ధృవీకరణ పత్రాల జారీకే పరిమితమవుతున్నాయి. మరోవైపు, ప్రపంచం పారిశ్రామికంగా, సాంకేతికంగా వేగంగా దూసుకుపోతోంది. ఈ రెండింటి మధ్య ఎటువంటి సమన్వయం లేకపోవడమే ప్రస్తుత సంక్షోభానికి మూలకారణం. జాతీయ విద్యా విధానం ఈ సమస్యను గుర్తించి, బట్టీ పట్టే పద్ధతుల నుండి బయటకు రావాలని పిలుపునిచ్చినప్పటికీ, క్షేత్రస్థాయిలో మార్పు నత్తనడకన సాగుతోంది. అనేక విద్యాసంస్థలు పాత మూస పద్ధతుల్లోనే కొనసాగుతూ, మార్పును ఆహ్వానించడానికి వెనకాడుతున్నాయి. విద్యార్థులకు క్షేత్రస్థాయి అనుభవం కల్పించే శిక్షణలు లేదా అప్రెంటిస్‌షిప్‌లు వంటివి కేవలం కాగితాల మీద సంతకాలకే పరిమితమవుతున్నాయి. ప్రయోగశాలలు కేవలం ప్రదర్శన వస్తువులుగా మారిపోయి, విద్యార్థి చేతులు మట్టి కాకుండానే ఇంజనీరింగ్ పట్టాలు అందుకోవడం విచారకరం. పారిశ్రామికంగా ఎంతో అభివృద్ధి చెందిన రాష్ట్రాలను పరిశీలిస్తే ఒక విచిత్రమైన పరిస్థితి కనిపిస్తుంది. పట్టభద్రులు ఉన్నా, వారిని మళ్ళీ ఆ కంపెనీలే భారీ ఖర్చుతో మొదటి నుండి శిక్షణ ఇచ్చుకోవాల్సి వస్తోంది. ఇది ఒక రకమైన జాతీయ వనరుల వృధా. విద్యార్థి చదువుకునే కాలంలోనే పరిశ్రమల అవసరాలను గుర్తించి, అందుకు అనుగుణంగా పాఠ్యప్రణాళికను రూపొందించడంలో మనం ఘోరంగా విఫలమయ్యాము. ఈ అగాధాన్ని పూడ్చడానికి కేవలం చిన్నపాటి మార్పులు సరిపోవు, వ్యవస్థాగతమైన ప్రక్షాళన జరగాలి. విశ్వవిద్యాలయాలకు పూర్తిస్థాయి స్వయంప్రతిపత్తి కల్పించాలి. అధ్యాపకుల పనితీరును కేవలం తరగతులు చెప్పడం ద్వారా కాకుండా, వారు ఎన్ని పరిశోధనలు చేశారు, ఎంతమంది విద్యార్థులకు ఉపాధి కల్పించగలిగారు అన్న దానిపై అంచనా వేయాలి. కళాశాలలను కేవలం ప్రభుత్వ నిబంధనల కింద నడిచే కార్యాలయాలుగా కాకుండా, కొత్త ఆలోచనలు పుట్టే కేంద్రాలుగా మార్చాలి. పారిశ్రామిక ప్రాంతాలకు దగ్గరగా విద్యా సంస్థలు ఉండటం వల్ల విద్యార్థులకు నిరంతరం శిక్షణ పొందే అవకాశం లభిస్తుంది. పాఠ్యపుస్తకాల్లోని సిద్ధాంతాలకు, కర్మాగారాల్లోని యంత్రాలకు మధ్య ఉన్న అడ్డుగోడలను కూల్చివేయాలి. ముగింపుగా చెప్పాలంటే, భారతదేశం కేవలం ఒక వినియోగదారు దేశంగా మిగిలిపోకూడదు. మనం సాంకేతికతను సృష్టించే స్థాయికి ఎదగాలి. ఇది జరగాలంటే మన విద్యా సంస్థలు ఆవిష్కరణల నిలయాలుగా మారాలి. డిగ్రీ పట్టా అనేది కేవలం ఉద్యోగ వేటలో చూపించే ఒక కాగితం ముక్కలా కాకుండా, ఆ వ్యక్తికి ఉన్న నైపుణ్యానికి ఒక తిరుగులేని ధృవీకరణగా ఉండాలి. విద్య మరియు ఉపాధి మధ్య ఉన్న ఈ గోడలను కూల్చివేయడం ఇప్పుడు మన ముందున్న అతిపెద్ద సవాలు. ఈ మార్పు రాకపోతే, మన దేశ యువత శ్రమశక్తి వృధా కావడమే కాకుండా, దేశ భవిష్యత్తు కూడా అంధకారంలో పడే ప్రమాదం ఉంది. సంస్కరణలు కేవలం చట్టాల రూపంలో ఉంటే సరిపోదు, అవి ప్రతి విద్యార్థి జీవితంలో వెలుగు నింపేలా అమలు కావాలి. చదువుల బట్టీ విధానం పోయి, బతుకులకు భరోసా ఇచ్చే అసలైన అభ్యాస ప్రక్రియ మొదలవ్వాలి

**వెంక గారి భూమయ్య సీనియర్ జర్నలిస్ట్ విశ్లేషణ**

**9848559863**



## చికెన్ స్కిన్ తింటే
# ఏమవుతుందో తెలుసా..?

**చికెన్.. మటన్.. ఫిష్ అనగానే నాన్‌వెజ్ ప్రియులు లొట్టలేసుకుంటూ మరి లాగించేస్తారు.. అయితే.. కోడి, మేక మాంసం (చికెన్, మటన్) విషయంలో కొన్ని విషయాలను తప్పనిసరిగా తెలుసుకోవాలి.. ఎందుకంటే.. వీటిలో హై ప్రోటీన్ తోపాటు ఎన్నో పోషకాలు నిండి ఉంటాయి. చికెన్ విషయానికి వస్తే.. ఏ చికెన్ తినాలి..? బ్రాయిలరా..? నాటుకోడా.. ఒక వేళ స్కిన్ తో తింటే ఏమవుతుంది..? స్కిన్ మంచిదా..? కాదా..? అనే సందేహాలు వ్యక్తమవుతుంటాయి..**

**చికెన్ స్కిన్ తినడం ఆరోగ్యానికి హానికరం అనే ఒక సాధారణ అపోహ చాలా మందిలో వెంటాడుతుంటుంది. అందుకే చాలామంది చికెన్ షాపులకు వెళ్ళినప్పుడు స్కిన్ లెస్ చికెన్ ను మాత్రమే కొనుగోలు చేయడానికి మొగ్గు చూపుతారు. స్కిన్ తో చికెన్ తింటే ఏదో డేంజర్ ఉంటుందని వారు భావిస్తారు. అయితే, వాస్తవానికి స్కిన్ తో చికెన్ తినడం వల్ల హానికరం అన్నది కేవలం ఒక ఊహ మాత్రమేనని పరిశోధకులు స్పష్టం చేస్తున్నారు. వారి అభిప్రాయం ప్రకారం, చికెన్ స్కిన్ వాస్తవానికి ఆరోగ్యానికి చాలా మంచిది. అయితే, దీనిని పరిమిత మోతాదులో తీసుకోవడం చాలా ముఖ్యం. ఎక్కువ మొత్తంలో కాకుండా తక్కువ మోతాదులో చికెన్ స్కిన్ ను ఆహారంలో భాగంగా చేసుకున్నట్లయితే అది శరీరానికి మేలు చేస్తుందని వారు సూచిస్తున్నారు.**

చికెన్ స్కిన్ లో కొవ్వు ఉంటుందని, అది గుండెకు హాని చేస్తుందని చాలాకాలంగా ప్రచారంలో ఉంది. కానీ, కొవ్వు విషయానికి వస్తే, వాస్తవ గణాంకాలు వేరేగా ఉన్నాయి. ఒక ఔన్సు (దాదాపు 28 గ్రాములు) చికెన్ స్కిన్ లో కేవలం 8 గ్రాముల అసంతృప్త కొవ్వు, 3 గ్రాముల సంతృప్త కొవ్వు మాత్రమే ఉంటుంది. స్కిన్ చికెన్ ఆరోగ్యానికి మంచిదని నిపుణులు పేర్కొన్నారు. చికెన్ స్కిన్ ను క్షుణ్ణంగా పరీక్షించిన నిపుణులు దీనిలో మోనో అన్-శాచురేటెడ్ కొవ్వు ఉన్నట్లు గుర్తించారు. ఈ రకమైన కొవ్వు మన శరీరంలోని కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడానికి సహాయపడుతుంది. అంతేకాకుండా, ఇది హార్మోన్ల అసమతుల్యతను నివారించడంలో కూడా తోడ్పడుతుందని నిపుణులు చెబుతున్నారు. ఈ ప్రయోజనాలు చికెన్ స్కిన్ కు ఉన్న ప్రతికూల అపోహలను తొలగిస్తాయని చెప్పవచ్చు..

మరో ఆసక్తికరమైన విషయం ఏమిటంటే, స్కిన్ లేని చికెన్ తో పోలిస్తే, స్కిన్ ఉన్న చికెన్ ను వండుకొని తినడం మరింత మంచిది. దీనికి కారణం స్కిన్ లేని చికెన్ కు వండేటప్పుడు ఎక్కువ నూనె అవసరం అవుతుంది. చికెన్ ముక్కలు నూనెను ఎక్కువగా పీల్చుకుంటాయి. అదే స్కిన్ ఉన్న చికెన్ అయితే, అది తక్కువ నూనెను గ్రహిస్తుంది. స్కిన్ లెస్ చికెన్ వల్ల అధికంగా నూనె మన శరీరంలోకి చేరే అవకాశం ఉంది. దీనికి విరుద్ధంగా, స్కిన్ ఉన్న చికెన్ తో తక్కువ నూనె మనకు ఆరోగ్యాన్ని అందిస్తుంది.



అయితే, కొన్ని జాగ్రత్తలు తీసుకోవడం అవసరం. చికెన్ చర్మాన్ని అతిగా తినడం మంచిది కాదు. ఒకవేళ స్కిన్ ఎక్కువ పరిమాణంలో తీసుకున్నట్లయితే అది శరీరంలో మంటకు కారణం కావచ్చు. కాబట్టి, తక్కువ మోతాదులో చికెన్ చర్మాన్ని ఆహారంలో భాగం చేసుకోవడం మంచిది. అలాగే, స్కిన్ తోటి చికెన్ ను ఫ్రై చేసుకోవాలని అనుకునేవారు, చర్మం క్రిస్పీగా మారే వరకు బాగా వేయించకూడదు. అలా చేయడం వల్ల చర్మంలో ఉండే అన్ని మంచి పోషకాలు నశించిపోతాయి. కాబట్టి, మితంగా వేయించడం లేదా ఇతర ఆరోగ్యకరమైన పద్ధతుల్లో వండటం ఉత్తమం. మొత్తంగా, చికెన్ స్కిన్ తినడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నప్పటికీ, దానిని సరైన పద్ధతిలో, పరిమితంగా తీసుకోవడం ద్వారానే పూర్తి ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చని నిపుణులు సూచిస్తున్నారు.





# కాల్చిన కండెలు తింటే.!

***చాలామంది రుచి కోసం కాల్చిన కండెలను ఇష్టపడతారు. దీనికి కారణం ఉడకబెట్టినప్పుడు గింజలలోకి నీరు చేరి తీపిదనం తగ్గి చప్పగా మారడం. నిప్పుల మీద కాల్చినప్పుడు గింజల్లోని నీరు తగ్గి, వేడికి అవి మెత్తబడి, మాడటం వల్ల ఒక ప్రత్యేకమైన తీపి రుచి వస్తుంది. అందుకే కాల్చిన కండెలు ఎక్కువ ఆకర్షణీయంగా అనిపిస్తాయి. ఆరోగ్యపరంగా మొక్కజొన్న మంచి ఆహారం. ప్రయాణాల్లో ఉన్నప్పుడు లేదా బయట ఆహారం తినకూడదని అనుకున్నప్పుడు, మొక్కజొన్న కండెలు మంచి ఎంపిక. ఉప్పు లేకుండా ఉడకబెట్టిన కండెలు లేదా మాడకుండా కాల్చిన కండెలు తీసుకోవచ్చు.***

ఆరోగ్య నిపుణులు సాధారణంగా ఉప్పు లేకుండా ఉడకబెట్టిన కండెలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచిస్తారు. అయితే, నిప్పుల మీద కాల్చిన మొక్కజొన్న కండెలను తినడం వల్ల కొన్ని ఆరోగ్య నష్టాలు ఉన్నాయని శాస్త్రీయ అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి.

చైనాలో జరిగిన ఒక పరిశోధనలో 405 మంది పిల్లలకు 16 రోజుల పాటు కాల్చిన కండెలను తినిపించి వారి దంతాలపై పడే ప్రభావాన్ని పరిశీలించారు. ఈ అధ్యయనం ప్రకారం, కాల్చిన కండెలు దంతాల ఎనామిల్‌కు ఫ్లోరోసిస్ కలిగించి దెబ్బతీస్తాయి. బొగ్గుల మీద కాల్చినప్పుడు విడుదలయ్యే అధిక ఫ్లోరిన్ కంటెంట్ (ఉడకబెట్టిన వాటి కంటే 35% ఎక్కువ) దీనికి కారణం. అధిక ఫ్లోరిన్ ఎముకలను కూడా బలహీనపరుస్తుంది. రెండవ నష్టం ఏమిటంటే, కాల్చిన కండెల్లోని మాడిన నలుపు భాగంలో ఫ్రీ కార్బన్స్, హెటెరోసైక్లిక్ అమైన్స్ అనే హానికర రసాయనాలు ఏర్పడతాయి. ఇవి శరీరంలోకి వెళ్ళినప్పుడు ఎల్‌డీఎల్ (చెడు కొవ్వు), వీఎల్‌డీఎల్ స్థాయిలను పెంచడానికి కారణమవుతాయి. అంతేకాకుండా, ఈ రసాయనాలు క్యాన్సర్‌కు ప్రేరకాలుగా పనిచేస్తాయి. ఆరోగ్యకరమైన కణాలను కూడా క్యాన్సర్ కణాలుగా మార్చగల సామర్థ్యం వీటికి ఉంది. కొవ్వు కణాలు ఆక్సీకరణం చెంది ఫ్రీ రాడికల్స్‌ను అధికంగా విడుదల చేయడం వల్ల కూడా క్యాన్సర్ వచ్చే ప్రమాదం పెరుగుతుంది. అందువల్ల, బాగా మాడిన కండెలను తినడం దీర్ఘకాలంలో క్యాన్సర్ ప్రమాదాన్ని పెంచుతుంది. మూడవది, మాడిన నలుపు రంగు భాగాలు గ్యాస్ట్రిక్ ఇరిటేషన్స్‌కు కారణమవుతాయి. అన్నవాహికలోనూ, పొట్టలోనూ చికాకును కలిగించి, లోపలి పొరలను దెబ్బతీస్తాయి. దీనివల్ల గ్యాస్ట్రిక్ సమస్యలు తలెత్తే అవకాశం ఉంది. ఈ నష్టాలను దృష్టిలో ఉంచుకొని నిపుణులు కొన్ని సూచనలు చేస్తున్నారు.



వీలైనంత వరకు ఉప్పు లేకుండా ఉడకబెట్టిన మొక్కజొన్న కండెలను తినడానికి ప్రాధాన్యత ఇవ్వాలి. అప్పుడప్పుడు కాల్చిన కండెలను తినాలనిపించినప్పుడు, వాటిని మాడకుండా కాల్పించుకోవాలి. ముఖ్యంగా, కండె ఆకులను పూర్తిగా తీయకుండా, 2-3 పొరలను ఉంచి కాల్చడం ద్వారా గింజలు నేరుగా నిప్పులకు తాకకుండా, మాడకుండా ఉడుకుతాయి. ఇలా చేయడం వల్ల ఫ్లోరిన్, హెటెరోసైక్లిక్ అమైన్స్, ఫ్రీ కార్బన్స్ గింజల్లోకి చేరే ప్రమాదం తగ్గుతుంది. ఇది రుచిని ఆస్వాదిస్తూనే ఆరోగ్య నష్టాలను నివారించడానికి ఒక మంచి పరిష్కారం. బాగా మాడినవి తినడం భవిష్యత్తులో క్యాన్సర్‌కు దారితీసే ప్రమాదకర అలవాటుగా మారవచ్చని గుర్తుంచుకోవాలి.

# ఒంట్లో రోగాలను తరిమికొట్టే రామబాణం..

## ఎండాకాలం డైలీ ఓగ్లాసు తాగారంటే ఈ సమస్యలే ఉండవు..

**బార్లీలో ఎన్నో పోషకాలు, ఔషధ గుణాలు దాగున్నాయి.. అందుకే.. బార్లీ నీటిని తప్పనిసరిగా తాగాలని ఆయుర్వేద నిపుణులు పేర్కొంటారు. బార్లీలో ఫైబర్, విటమిన్లు, ఖనిజాలు పుష్కలంగా ఉన్నాయి.. మాంగనీస్, సెలీనియం, ఫాస్ఫరస్, రాగి, యాంటీఆక్సిడెంట్లకు బార్లీ ప్రసిద్ధి.. బార్లీ నీరు.. ఎన్నో అనారోగ్య సమస్యలకు సహజమైన పానీయం.. దీనిద్వారా.. రోగనిరోధక శక్తి పెరగడంతోపాటు.. కొలెస్ట్రాల్ తగ్గుతుంది. జీర్ణక్రియను మెరుగుపరిచి.. రక్తంలో చక్కెర స్థాయిలను అదుపులో ఉంచుతాయి.. గుండె ఆరోగ్యానికి, హైడ్రేట్‌గా ఇది అత్యంత ఉత్తమమైన ఆహారమని పేర్కొంటున్నారు ఆరోగ్య నిపుణులు..**

బార్లీ, ఒక సురక్షితమైన, బహుముఖ ధాన్యం.. ఇది అనేక ఆరోగ్య సందేహాలకు పరిష్కారం చూపుతుందని పేర్కొంటున్నారు. ఇది కేవలం బరువు తగ్గడానికి మాత్రమే కాకుండా, పలు కీలకమైన వైద్యపరమైన ప్రయోజనాలకు కూడా తోడ్పడుతుంది.

**బార్లీ వాటర్ ప్రయోజనాలు..**

**బరువు తగ్గడం -డిటాక్సిఫికేషన్:** బార్లీ ప్రాథమిక ప్రయోజనాలలో ఒకటి దాని డిటాక్సిఫికేషన్ సామర్థ్యం. బార్లీలోని సమృద్ధిగా ఉండే కరిగే, కరగని పీచు పదార్థం (ఫైబర్) శరీరంలోని వ్యర్థ పదార్థాలను సమర్థవంతంగా బయటకు పంపడంలో కీలక పాత్ర పోషిస్తుంది. ఈ ప్రక్రియ బరువు తగ్గడంలో సహాయపడటమే కాకుండా, శరీరంలోని విష పదార్థాలను తొలగిస్తుంది.



**మెరుగైన జీర్ణక్రియ - గట్ ఆరోగ్యం:** బార్లీలోని అధిక ఫైబర్ కంటెంట్ గట్ ఆరోగ్యానికి అత్యంత ముఖ్యమైనది. ఇది జీర్ణక్రియను మెరుగుపరచి, పేగు కదలికలను క్రమబద్ధీకరిస్తుంది. మలబద్ధకం వంటి సమస్యలతో బాధపడేవారికి ఇది ఒక అద్భుతమైన పరిష్కారం. బార్లీ ఉప్మా, బార్లీ జావ, బార్లీ కిచిడీ లేదా బార్లీ సంకటి రూపాల్లో దీనిని తీసుకోవచ్చు. అయితే, వడియాలు వంటి ప్రాసెస్ చేయబడిన బార్లీ స్నాక్‌లను నివారించి, బార్లీ ధాన్యాలను మొలకెత్తించి (స్ప్రౌటెనింగ్) తీసుకోవడం మరింత ఆరోగ్యకరమైన ఎంపిక.

**మధుమేహం నియంత్రణ:** డయాబెటిస్ ఉన్నవారికి బార్లీ చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. దానిలోని అధిక పీచు పదార్థం, బీటా-గ్లూకాన్‌లు రక్తంలో ఇన్సులిన్ స్పైక్‌లను నియంత్రించడంలో సహాయపడతాయి. ఇది రక్తంలో చక్కెర స్థాయిలను స్థిరీకరించడంలో కీలక పాత్ర పోషిస్తుంది. కాబట్టి మధుమేహ రోగుల ఆహారంలో బార్లీని ఒక ముఖ్యమైన ధాన్యంగా చేర్చుకోవచ్చు. దీనిలోని ఫైటోకెమికల్స్ కూడా షుగర్ నియంత్రణకు తోడ్పడతాయి.

**కిడ్నీ- గాల్ బ్లాడర్ స్టోన్స్ నివారణ:**



బార్లీ కిడ్నీ రాళ్లను నివారించడంలో, వాటిని తగ్గించడంలో ప్రభావవంతంగా పనిచేస్తుంది. పరిశోధనల ప్రకారం, బార్లీని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల కిడ్నీ రాళ్ల పరిమాణం తగ్గి, చిన్న చిన్న ముక్కలుగా విడిపోయి, మూత్రం ద్వారా సులభంగా బయటకు వెళ్లేలా చేస్తుందని పేర్కొంటున్నారు. ఇదే విధంగా, బార్లీ గాల్ బ్లాడర్ స్టోన్స్ ఏర్పడటాన్ని నిరోధించడంలో కూడా ఉపయోగపడుతుంది. వేగంగా బరువు తగ్గే (రాపిడ్ వెయిట్ లాస్) సందర్భాలలో గాల్ బ్లాడర్ స్టోన్స్ ఏర్పడే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. అధిక ఫైబర్ కలిగిన బార్లీ ఆహారం గాల్ బ్లాడర్‌ను ఆరోగ్యంగా ఉంచుతూ, ఈ రాళ్ల ఏర్పడటాన్ని నివారిస్తుందని పరిశోధనలు సూచిస్తున్నాయి. ప్రోటీన్ ఆధారిత వేగవంతమైన బరువు తగ్గింపు డైట్‌తో పోలిస్తే, బార్లీతో కూడిన అధిక ఫైబర్ డైట్ గాల్ బ్లాడర్ ఆరోగ్యానికి మెరుగైనదని తేలింది.

యాంటీ-క్యాన్సరోజెనిక్ లక్షణాలు: బార్లీకి యాంటీ-క్యాన్సరోజెనిక్ లక్షణాలు కూడా ఉన్నాయి. క్యాన్సర్ కణాలపై జరిగిన పరిశోధనలలో, బార్లీలోని డిటాక్సిఫికేషన్ స్వభావం శరీరంలోని క్యాన్సర్ కారక కణాలను గుర్తించి, వాటిని బయటకు పంపడంలో సహాయపడుతుందని నిరూపించబడింది. శరీరంలోని వ్యర్థ పదార్థాలను బయటకు పంపే దాని సహజ సామర్థ్యం క్యాన్సర్ కణాల తొలగింపుకు కూడా వర్తిస్తుంది.



**బార్లీని ఇలా తయారు చేసుకోండి..**



బార్లీ గింజలు సులువుగా, తక్కువ రేటుకే దొరకుతాయి. కేజీ ధర రిటైల్ లో 150 వరకు ఉంటుంది. బార్లీని మీ రోజువారీ ఆహారంలో వివిధ రూపాల్లో చేర్చుకోవడం ద్వారా ఈ బహుముఖ ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. ఇది సురక్షితమైన ధాన్యం కాబట్టి, చాలా మందికి ఇది అనుకూలంగా ఉంటుందంటున్నారు. ఇంకా బార్లీని ఉడకబెట్టి నీటిని తాగవచ్చు.. లేదా పౌడర్ చేసుకుని.. నీటిలో కలుపుకొని తాగవచ్చు.. అయితే.. ఏమైనా అనారోగ్య సమస్యలతో బాధపడుతుంటే.. బార్లీని ఉపయోగించే ముందు వైద్యులను సంప్రదించడం మంచిది..

## సుకన్య సమృద్ధి స్కీమ్
# నెలకు రూ.1,000 పెట్టుబడి
## మీకు ఎంత రాబడి వస్తుంది?

**ప్రభుత్వం నిర్వహిస్తున్న చిన్న పొదుపు పథకాలలో సుకన్య సమృద్ధి యోజన ఒకటి. మహిళల కోసం ఉన్న కొన్ని పథకాలలో ఇది కూడా ఒకటి. చిన్న పొదుపు పథకాలలో అత్యధిక వడ్డీని అందించే పథకాలలో ఇది కూడా ఒకటి.**

సుకన్య సమృద్ధి యోజనలో చేసిన పెట్టుబడి మెచ్యూరిటీకి చేరుకోవడానికి కనీసం 15 సంవత్సరాలు పడుతుంది. అందుకే ఇది దీర్ఘకాలిక పెట్టుబడి కోసం రూపొందించిన పథకం.

సుకన్య సమృద్ధి యోజనలో ఎలా పెట్టుబడి పెట్టాలి? సుకన్య సమృద్ధి యోజన పథకాన్ని ఏదైనా పోస్టాఫీసు లేదా బ్యాంకు నుండి పొందవచ్చు. మీకు 10 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న ఆడపిల్ల ఉంటే మీరు ఆమె పేరు మీద ఖాతా తెరవవచ్చు. సంవత్సరానికి కనీస పెట్టుబడి రూ. 250 మాత్రమే. గరిష్ట పెట్టుబడి సంవత్సరానికి రూ. 1.5 లక్షలకు పరిమితం. పెట్టుబడి కాలం 15 సంవత్సరాలు. అమ్మాయికి 21 సంవత్సరాలు నిండినప్పుడు ఈ పథకం మెచ్యూరిటీ అవుతుంది. ఉదాహరణకు అమ్మాయికి 1 సంవత్సరం వయస్సు వచ్చినప్పుడు మీరు ఈ ఖాతాను తెరిచి 15 సంవత్సరాలు చెల్లించాలి. ఆ తర్వాత చెల్లించాల్సిన అవసరం లేదు. అమ్మాయికి 21 సంవత్సరాలు వచ్చే వరకు ఖాతాలోని డబ్బుపై వడ్డీ చెల్లించడం కొనసాగుతుంది. 21 సంవత్సరాల వయస్సు తర్వాత, డబ్బును పూర్తిగా ఖాతా నుండి ఉపసంహరించుకోవచ్చు.

అమ్మాయికి 18 ఏళ్లు నిండినప్పుడు ఆమె ప్రతి పక్షం రోజులకు ఒకసారి డబ్బును ఉపసంహరించుకోవడానికి అనుమతిస్తారు. ఆమె చదువు లేదా వివాహ ఖర్చుల కోసం 50% డబ్బును ఉపసంహరించుకోవచ్చు.



మీరు నెలకు రూ.1,000 పెట్టుబడి పెడితే ఎంత రాబడి వస్తుంది?
మీరు మీ సుకన్య సమృద్ధి యోజన ఖాతాలో నెలకు రూ.1,000 జమ చేస్తే అంటే సంవత్సరానికి రూ.12,000 పెట్టుబడి పెడితే, 15 సంవత్సరాలలో మీరు చెల్లించే మొత్తం రూ.1.8 లక్షలు అవుతుంది. ప్రస్తుత 8.2% వడ్డీ రేటు కొనసాగుతుందని ఊహిస్తే 21 సంవత్సరాల తర్వాత రూ.3.74 లక్షల వడ్డీతో సహా మొత్తం రాబడి రూ.5,54,206 అవుతుంది.

నినాదం మార్కెట్

## పసిడి ప్రియులకు గుడ్ న్యూస్..
# ఈ రోజు ఎలా ఉన్నాయంటే..

ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ దాడుల కారణంగా ఒక్కసారిగా పెరిగిన బంగారం, వెండి ధరలు మళ్లీ క్రమంగా కిందకు దిగి వస్తున్నాయి. యుద్ధం కారణంగా ఈ లోహాల ధరలు మరింత భారీగా పెరిగే అవకాశముందని అంచనాలు వెలువడినప్పటికీ గరిష్ఠాల వద్ద లాభాల స్వీకరణ జరగడంతో స్థిరీకరణకు గురవుతున్నాయి.

ఈ రోజు (మార్చి 4న) 24 క్యారెట్ల పది గ్రాముల బంగారం ధర రూ.1,67,610 గా ఉంది. ఇక, 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,53,640 దగ్గర ఉంది (శ్రీఅజవ స్త్రశ్రీశ్రీస తీఖ్వం). ఇక, దేశ రాజధాని ఢిల్లీలో 24 క్యారెట్ల 10 గ్రాముల పసిడి రేటు రూ.1,67,760కి చేరుకోగా, 22 క్యారెట్ల 10 గ్రాముల గోల్డ్ ధర రూ.1,53,790కి చేరుకుంది.

మరోవైపు వెండి ధర కూడా తగ్గుదల నమోదు చేసింది. దేశ రాజధాని ఢిల్లీలో కిలో వెండి ధర మూడు లక్షల రూపాయల దిగువకు వచ్చేసింది. ఈ నేపథ్యంలో ఈ రోజు పలు నగరాల్లో బంగారం, వెండి రేట్లు ఎలా ఉన్నాయో పరిశీలిద్దాం..



### వార్‌జోన్:
## 10 లక్షల కోట్లు ఆవిరి!

పశ్చిమాసియాలో యుద్ధ ప్రకంపనలు దలాల్‌స్ట్రీట్‌నూ తాకాయి. ప్రధాన సూచీలైన సెన్సెక్స్, నిఫ్టీ భారీగా పతనమయ్యాయి. ప్రపంచ ఇంధన సరఫరాకు జీవనాడి అయిన హార్మూజ్ జలసంధి మూసివేత కారణంగా చమురు ధరలు పెరగడం, తాజా ఉద్రిక్తతల కారణంగా ద్రవ్యోల్బణం పెరుగుతుందన్న భయాలు నెలకొన్నాయి. అదే జరిగితే అమెరికా ఫెడ్, ఆర్‌బీఐ ఇప్పట్లో వడ్డీ రేట్లు తగ్గించకపోవచ్చన్న అంచనాలు నెలకొన్నాయి. దీనికి తోడు ఎఫ్‌ఐఐల అమ్మకాలు, రూపాయి విలువ క్షీణించడం కూడా మన మార్కెట్ పతనాన్ని శాసించాయి. ఓ దశలో సెన్సెక్స్ 1700 పాయింట్లకు పైగా పతనం కాగా.. చివరకి 1100 పాయింట్ల నష్టంతో గట్టెక్కింది. దీంతో మదుపర్ల సంపదగా భావించే బీఎస్‌ఈలో నమోదిత కంపెనీల మొత్తం విలువ రూ.10 లక్షల కోట్ల మేర ఆవిరై రూ.456 లక్షల కోట్లకు చేరింది.

సెన్సెక్స్ ఉదయం 78,528.82 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 80,238.85) వద్ద నష్టాల్లో ప్రారంభమైంది. ఇంట్రాడేలో 78,443.20 వద్ద కనిష్ఠాన్ని తాకింది. చివరికి 1122.66 పాయింట్ల నష్టంతో 79,116.19 వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం 385.20 పాయింట్ల నష్టంతో 24,480.50 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 92.16గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో భారతీ ఎయిర్‌టెల్, ఇన్ఫోసిస్, టెక్ మహీంద్రా మినహా మిగిలిన కంపెనీల షేర్లు నష్టపోయాయ. టాటా స్టీల్, ఎల్‌అండ్‌టీ, బజాజ్ ఫైనాన్స్, అల్ట్రాటెక్ సిమెంట్, ఎన్టీపీసీ షేర్లు ప్రధానంగా నష్టపోయాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 82 డాలర్లకు చేరగా.. బంగారం ఔన్సు 5185 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.



**కారణాలు ఇవే.. అమెరికా- ఇరాన్ వార్**

ఇరాన్‌పై అమెరికా- ఇజ్రాయెల్ సంయుక్త ఆపరేషన్ ఐదోరోజుకు చేరింది. తాజాగా టెహ్రాన్, బీరుట్‌లపై దాడులు జరిగాయి. మరో నాలుగైదు వారాల పాటు యుద్ధం కొనసాగవచ్చని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పేర్కొన్నారు. అంతకంటే ఎక్కువ కాలం కొనసాగినా అందుకు సిద్ధమని పేర్కొనడంతో యుద్ధం ఇంకెంత కాలం కొనసాగుతుందోనన్న భయాలు నెలకొన్నాయి.

**ముడి చమురు పైకి**

పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్తత పరిస్థితుల కారణంగా ముడి చమురు ధరలు పెరుగుతున్నాయి. బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 82 డాలర్లకు చేరింది. భారత చమురు అవసరాలు 85 శాతం దిగుమతుల వల్లే తీరుతున్నాయి. ఈ నేపథ్యంలో చమురు ధరలు పెరగడంతో కరెంటు ఖాతా లోటు, ద్రవ్యోల్బణం, వృద్ధిపై భయాలు నెలకొన్నాయి.




## మట్టి తవ్వకాలు వాస్తవమే...
# కానీ మేమేం చేస్తాం!
### స్థానిక రెవిన్యూ అధికారుల తీరు ఆశ్చర్యం.. తూతూ మంత్రంగా తనిఖీలు

**మహాదేవపూర్ మార్చి 4, (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలోని సూరారం పరిధిలో భారీ ఎత్తున మట్టి తవ్వకాలు చేపడుతున్న తీరును నినాదం పత్రిక లో వచ్చిన కథనానికి స్పందించిన రెవెన్యూ అధికారులు బుధవారం తనిఖీలు చేపట్టారు. స్థానిక తహసిల్దార్ రామారావు ఆదేశాల మేరకు ఆర్ ఐ జగన్ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో జి పి ఓ లు సూరారం గ్రామంలో మట్టి తవ్వకాలు చేపడుతున్న ప్రదేశానికి వెళ్లి పరిశీలన చేశారు. కాగా మట్టి తవ్వకాలు చేపట్టిన ప్రదేశంలో ఎలాంటి భారీ మిషనరీలు లేకుండా మట్టి మాఫియా ముందస్తు జాగ్రత్త పడటం తో అధికారులు మట్టి తవ్వకాలు చేపట్టిన ప్రదేశాన్ని పరిశీలించి వెనుతిరిగి రావడం గమనార్హం.

**మట్టి తవ్వకాలు వాస్తవమే**

మండలంలోని సూరారం గ్రామంలో మట్టి తవ్వకాలు చేపడుతున్నది వాస్తవమే కానీ మేమేం చేస్తామని అధికారులు ప్రవర్తిస్తున్న తీరు ప్రశ్నార్థకంగా మారింది. పట్టా భూములు తవ్వకాలు చేపడుతున్నారని చెబుతూనే తామేమి చేయలేమంటూ తూతూ మంత్రంగా పరిశీలించటం గమనార్హం.పట్టా భూము ల్లో భారీ ఎత్తున మట్టి తవ్వకాలు చేపట్టడం వల్ల ఇతర భూ యజమానులకు నష్టం కలగదా అంటూ పలువురు ప్రశ్నిస్తున్నారు. పట్టా భూముల్లో మట్టి తవ్వకాలు చేపట్టి మట్టిని అమ్ముకోవచ్చా అనే ప్రశ్నలు వెల్లువెత్తుతున్నాయి. దీంతో పట్టించుకోవాల్సిన రెవిన్యూ అధికారుల తీరు పట్ల పలు విమర్శలు దారితీస్తున్నాయి.



**పట్టా భూముల్లో మట్టి తవ్వకాలకు పర్మిషన్ అవసరం లేదా..?**

పట్టా భూముల్లో భారీ ఎత్తున మట్టి తవ్వకాలు చేపడితే ఎలాంటి పర్మిషన్ అవసరం లేదా అని మండలంలో చర్చ కొనసాగుతుంది. అధికారుల నిర్లక్ష్యం వల్లే ఇసుక రీచ్ లకు భారీ ఎత్తున మట్టి తరలి వెళ్తుందని దీనిపై అధికారులు ఇప్పటికైనా స్పందించి కఠిన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

**మైనింగ్ శాఖ ఏం చేస్తుంది..!**

మట్టి తవ్వకాలపై మైనింగ్ అధికారులు సైతం పట్టించుకోవలసి ఉండగా తమకేమీ తెలియదన్నట్లు వ్యవహరిస్తూ ఉండటం పట్ల పలు ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. ఇసుక రీచ్లలో మట్టి కుప్పలు గుట్టలుగా ఏర్పడుతున్న మైనింగ్ అధికారులు మట్టి ఎక్కడ నుండి తరలిస్తున్నారు రాయల్టీ కడుతున్నారా లేదా అని తెలుసుకోకపోవడం తో మట్టి మాఫియా ఆగడాలకు అడ్డు లేకుండా పోతుంది. దీంతో ఆ శాఖ పని తీరుపై పలు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

## గోవింద నామస్మరణతో మార్మోగిన
# బ్రహ్మపుష్కరిణి



### నేడు ఠాణాలో పూజలందుకోనున్న నృసింహుడు



**ధర్మపురి మార్చి 5 (నినాదం):** గోవింద నామస్మరణలు, జానపద గీతాల నడుమ ధర్మపురి బ్రహ్మపుష్కరిణి భక్తి పరవశంతో మార్మోగింది. శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం నిర్వహించిన ఉగ్రనరసింహస్వామి తెప్పోత్సవం, డోలోత్సవం వైభవంగా జరగడంతో క్షేత్రం భక్తులతో కిటకిటలాడింది. చంద్రగ్రహణం కారణంగా ఆలయాన్ని మంగళవారం ఉదయం మూసివేశారు. బుధవారం ఉదయం ఆలయంలో గ్రహణ శుద్ధి సంప్రోక్షణ కార్యక్రమాన్ని ఆలయ అర్చకులు, వేదపండితులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం స్వామివారికి నిత్యాభిషేకాలు, ప్రత్యేక పూజలు, కైంకర్యాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. బ్రహ్మోత్సవాల్లో ప్రధాన ఆకర్షణగా నిలిచిన తెప్పోత్సవం సాయంత్రం బ్రహ్మపుష్కరిణిలో అంగరంగ వైభవంగా జరిగింది. ముందుగా శ్రీ ఉగ్ర నరసింహస్వామి ఉత్సవమూర్తులను సేవపై ఆసీనులుగా చేసి మేళతాళాలు, వేదమంత్రాల మధ్య ఊరేగింపుగా కోనేరుకు తీసుకువచ్చారు. అనంతరం ప్రత్యేకంగా అలంకరించిన హంసవాహనంపై స్వామివారిని ఆసీనులుగా చేసి పుష్కరిణిలో ఐదు ప్రదక్షిణలు చేస్తూ తెప్పోత్సవాన్ని నిర్వహించారు. ఈ వేడుకను వీక్షించేందుకు పుష్కరిణి మెట్లపై వేలాది మంది భక్తులు కూర్చొని భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు.తెప్పోత్సవం అనంతరం స్వామివారిని వెనుక దిశగా తీసుకెళ్లి పుష్కరిణి మధ్యనున్న మండపంలోని ఊయలపై ఆసీనులుగా చేసి డోలోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు బుక్కా, గులాలు చల్లి ఉత్సాహంగా పాల్గొన్నారు. "కోనేట్లో తానాలయ్యో ఓ నర్సయ్య... కొబ్బరీ బెల్లాలయ్యో ఓ నర్సయ్య" అంటూ జానపద గీతాలు ఆలపిస్తూ గోవింద నామస్మరణతో స్వామివారిని దర్శించుకుని తరించారు. విద్యుత్ దీపాలతో అలంకరించిన బ్రహ్మపుష్కరిణి రాత్రివేళ దేదీప్యమానంగా వెలుగొందుతూ భక్తులకు కనువిందు చేసింది. తెప్పోత్సవాన్ని వీక్షించేందుకు పుష్కరిణికి వచ్చిన భక్తులు మెట్లపై కూర్చుని విద్యుత్ వెలుగులలో తన్మయత్వం పొందారు.

**నేడు దక్షిణ దిగ్యాత్ర**

బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం నిర్వహించనున్న దక్షిణ దిగ్యాత్ర కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలవనుంది. అనాదిగా కొనసాగుతున్న ఈ సంప్రదాయం ప్రకారం స్వామివారు దక్షిణ దిశగా యాత్ర సాగిస్తూ స్థానిక పోలీస్ స్టేషన్‌కు చేరుకుని ప్రత్యేక పూజలు అందుకుంటారు. దేశంలోనే అరుదుగా కనిపించే ఈ విశిష్ట ఆచారం ధర్మపురిలో కొనసాగడం విశేషంగా చెప్పుకుంటారు.ఈ యాత్రలో భాగంగా ఉత్సవమూర్తులను సేవపై ఆసీనులుగా చేసి మేళతాళాలు, వేదమంత్రాల నడుమ ఊరేగింపుగా పోలీసు స్టేషన్ కు తీసుకువెళ్తారు. స్థానిక పోలీస్ అధికారులు, సిబ్బందితో పాటు జిల్లా స్థాయి అధికారులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొంటారు. స్వామివారి సేవను తమ భుజాలపై మోస్తూ పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లి అక్కడ ప్రత్యేక పూజలు నిర్వహించడం ఈ సంప్రదాయంలోని ముఖ్య విశేషం.సాయంత్రం పూట నిర్వహించనున్న దక్షిణ దిగ్యాత్ర, పోలీస్ ఠాణా పూజా కార్యక్రమాన్ని వీక్షించేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చే అవకాశం ఉంది. ఈ వేడుకను నేత్రపర్వంగా నిర్వహించేందుకు ఆలయ అధికారులు పోలీసు అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సీఐ రాం నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో ధర్మపురిఎస్ఐ మహేష్ తో పాటు సర్కిల్ పరిధిలోని ఎస్ఐ లు సిబ్బంది బందోబస్తు చేపట్టారు.మున్సిపల్ చైర్మన్ వేముల నాగలక్ష్మి రాజు పర్యవేక్షణలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, మున్సిపల్ ఎస్ఐ గంగాధర్ ఆధ్వర్యంలో సిబ్బంది పుర వీధుల్లో ఎప్పటికప్పుడు శానిటైజేషన్ పూర్తి స్థాయిలో చేపట్టారు.ఈ తెప్పోత్సవ , డోలోత్సవ కార్యక్రమాల్లో ఆలయ ఈవో సంకటాల శ్రీనివాస్, ఆలయ చైర్మన్ జక్కు రవీందర్, ధర్మకర్తల మండలి సభ్యులు, మున్సిపల్ చైర్మన్ వేముల నాగలక్ష్మి రాజు, వైస్ చైర్మన్ ఇందారపు రామన్న, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సంగన భట్ల దినేష్ తదితరులు పాల్గొన్నారు.




# విద్యార్థులు బాగా చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలి
### జిల్లా కలెక్టర్ దీపక్ తివారి



**వికారాబాద్, మార్చి 4(నినాదం ):** వికారాబాద్ జిల్లా కేంద్రం లోని కేజీబీవీ పాఠశాలను జిల్లా కలెక్టర్ దీపక్ తివారి బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. కిచెన్, వంట గది, బియ్యం, పప్పులు, గుడ్లు కూరగాయలు ఇతర ఆహార పదార్థాలను పరిశీలించారు. మెనూ పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడారు. మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా అని ఆరా తీశారు. ఎంత మంది విద్యార్థులు ఉన్నారు, ఉపాధ్యాయులు ఎంతమంది ఉన్నారని, హాజరు రిజిస్టర్ల ను వెరిఫై చేసి వివరాలు అడిగి తెలుసుకున్నారు. రోజు తింటున్న ఆహారంలో విటమిన్లు, ప్రోటీన్లు, కార్బోహైడ్రేడ్స్ ఏమి ఉన్నాయోనని అడిగి తెలుసుకున్నారు. రోజూ ఎంత పరిమాణంలో తీసుకోవాలనే విషయంపై కూడా ఆరాదిశారు. విద్యార్థులు వార్షిక పరీక్షలకు ఏవిధంగా సిద్ధం అవుతున్నారని తెలుసుకున్నారు. ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ సంవత్సరం పదవ తరగతి చదువుతున్న విద్యార్థులను ప్రశ్నలు అడిగి ఆన్సర్స్ తెలుసుకున్నారు. ఈ సంవత్సరం పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు బాగా చదివి 100 శాతం ఉత్తీర్ణత సాధించాలని విద్యార్థులకు సూచించారు. పదో తరగతి, ఇతర తరగతుల విద్యార్థులు ప్రతి సబ్జెక్ట్ కు సంబం ధించి అన్ని పాఠాలు చదవి రాయాలని సూచించారు. సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని, లక్ష్యం నిర్దేశించుకొని ముందుకు వెళ్లాలని పిలుపు ఇచ్చారు. ఈ కార్యక్రమం లో కె జిబివి ప్రిన్సిపాల్ స్వరూప, ఎం ఇ ఓ, తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు అండగా పువ్వాడ పౌండేషన్

**ఖమ్మం, మార్చి 4 (నినాదం):** వెలుగుమట్ల బుదాన్ భూముల్లో ఇళ్ళు కోల్పోయిన వారికి ప్రతి రోజు భోజనం, మంచినీటి సౌకర్యాలు కల్పిస్తూ పువ్వాడ పౌండేషన్ అండగా ఉంటుంది. బుధవారం మమత సంస్థల డైరెక్టర్ పువ్వాడ నరేన్ రాజ్ పేదవారికి భోజనం వడ్డించారు.వారితో పాటు బిఆర్ఎస్ నాయకులు భోజన ఏర్పాట్లలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు,మాజీ మార్కెట్ చైర్మన్ కృష్ణ ,ఫ్లోర్ లీడర్ కర్నాటి కృష్ణ,మాజీ సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్,కార్పొరేటర్ దండా జ్యోతి రెడ్డి, మహిళ నాయకురాలు కొల్లు పద్మ, నాయకులు బోజెండ్ల రామ్మోహన్, ఖయ్యూమ్, రచార కార్యదర్శి షకీనా, ఆరెంపుల వీరభద్రం,వీరేందర్ గౌడ్, వెంకట్, ఉస్మాన్, సతీష్, తిరుమల్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.




# రికార్డులు సృష్టిస్తోన్న పెద్ది రైరై రారా



పాన్ ఇండియా స్టార్ రామ్ చరణ్ హీరోగా, బుచ్చిబాబు సన దర్శకత్వంలో తెరకెక్కుతున్న భారీ చిత్రం 'పెద్ది'పై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. విలేజ్ బ్యాక్‌డ్రాప్ ఎమోషన్, మాస్ ఎలిమెంట్స్ కలయికతో రూపొందుతున్న ఈ సినిమా నుంచి వచ్చిన ప్రతి అప్‌డేట్ అభిమానుల్లో ఆసక్తిని పెంచుతోంది. తాజాగా విడుదలైన సెకండ్ సింగిల్ 'రై రై రా రా' లిరికల్ వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారి రికార్డులు సృష్టిస్తోంది. ఈ పాటకు ఆస్కార్ విజేత ఏఆర్ రెహమాన్ స్వరాలు సమకూర్చి స్వయంగా ఆలపించడం విశేషం. అనంత శ్రీరామ్ అందించిన సాహిత్యం మాస్, మోటివేషనల్ టచ్‌తో ఆకట్టుకుంటోంది. జానీ మాస్టర్ రూపొందించిన కొరియోగ్రఫీ ఈ సాంగ్‌కు హైలైట్‌గా నిలిచింది. ముఖ్యంగా రామ్ చరణ్ వేసిన గ్రేస్‌ఫుల్ స్టెప్పులు, ఫాస్ట్ మూమెంట్స్ అభిమానులను ఫిదా చేస్తున్నాయి. కొందరు అభిమానులు ఆయన డ్యాన్స్‌ను 'చిరుత' రోజుల్ని గుర్తు చేసేలా ఉందని సోషల్ మీడియాలో కామెంట్లు చేస్తున్నారు. ఈ పాటపై మెగాస్టార్ చిరంజీవి కూడా ప్రశంసలు కురిపించారు. 'రై రై రా రా' సాంగ్ ఎనర్జీ, ఎమోషన్, సినిమాటిక బ్రిలియన్స్‌తో అద్భుతంగా ఉందని పేర్కొన్నారు.ఈ ప్రశంసలకు బుచ్చిబాబు సానా భావోద్వేగంగా స్పందిస్తూ, మెగాస్టార్ నుంచి వచ్చిన మాటలు జీవితాంతం గుర్తుండిపోతాయని తెలిపారు. రికార్డుల విషయానికి వస్తే, విడుదలైన 24 గంటల్లోనే 'రై రై రా రా' లిరికల్ వీడియో 46.1 మిలియన్ వ్యూస్ సాధించి టాలీవుడ్‌లో అత్యధిక వ్యూస్ అందుకున్న లిరికల్ సాంగ్‌గా నిలిచింది. మాస్ బీట్, ఎనర్జిటిక ట్యూన్, రామ్ చరణ్ డ్యాన్స్ అన్నీ కలిసి ఈ రికార్డు సాధించడంలో కీలక పాత్ర పోషించాయి.అయితే టాప్ లిరికల్ వ్యూస్ జాబితాలో రెండో స్థానంలో కూడా 'పెద్ది' చిత్రానికే చెందిన 'చికిరి చికిరి' పాట 29.19 మిలియన్ వ్యూస్‌తో నిలవడం విశేషం.



NINADAM CINEMA

# యశ్ టాక్సిస్ జూన్‌కి వాయిదా



యశ్ హీరోగా రానున్న తాజా సినిమా 'టాక్సిక' గీతూ మోహన్‌దాస్ దర్శకత్వంలో ఇది రూపొందుతోంది. 'ఎ ఫెయిరీటేల్ ఫర్ గ్రోన్‌అప్స్' అనేది ఉప శీర్షిక. భారీ స్థాయిలో రూపొందుతోన్న ఈ చిత్రం వాయిదా పడింది. ఈ విషయాన్ని తెలుపుతూ నిర్మాణ సంస్థ ఓ పోస్ట్ పెట్టింది. మొదట ఈ మూవీని మార్చి 19న విడుదల చేయాలని భావించారు. కానీ, ప్రస్తుతం పశ్చిమాసియాలో యుద్ధ పరిస్థితులు నెలకొన్న దృష్ట్యా దీన్ని జూన్ 4కు వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు. 'మేం ఈ 'టాక్సిక'ను అన్ని భాషల్లో విడుదల చేయాలని నిర్ణయించుకున్నాం. ప్రపంచవ్యాప్తంగా ఇంగ్లిష్‌లోనూ రిలీజ్ చేయాలి. ప్రస్తుతం పశ్చిమాసియాలో పరిస్థితులు అందరికీ తెలిసినవే. ఇలాంటి సమయంలో సినిమాను విడుదల చేయడం సరైన నిర్ణయం కాదు. అందుకే వాయిదా వేస్తున్నాం' అని నిర్మాణ సంస్థ పేర్కొంది. ఇక ఇందులో యశ్‌తో పాటు అయిదుగురు హీరోయిన్లు కీలక పాత్రలు పోషిస్తున్నారు. నదియా పాత్రలో కియారా కనిపించనుండగా హ్యూమా ఖురేషీ ఎలిజిబెత్‌గా, నయనతార గంగ పాత్రలో, రెబెకాగా తారా సుతారియా అలరించనున్నారు. మెలిసా అనే పాత్రలో రుక్మిణి వసంత్ ఆకట్టుకోనున్నారు.

## ఆర్‌సీ17లో ఐరెన్ లెగ్ బ్యూటీ
### సుకుమార్–రామ్ చరణ్ కాంబోపై ఫిలింనగర్‌లో జోరుగా చర్చ

దర్శకుడు సుకుమార్, గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ కాంబినేషన్‌లో తెరకెక్కనున్న భారీ ప్రాజెక్ట్ ఆర్‌సీ17పై ఆసక్తికరమైన అప్డేట్ ఫిలింనగర్ వర్గాల్లో వైరల్ అవుతోంది. ఈ ప్రతిష్ఠాత్మక చిత్రంలో హీరోయిన్‌గా బాలీవుడ్ స్టార్ హీరోయిన్ కృతి సనన్‌ను ఎంపిక చేసినట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. అధికారిక ప్రకటన రాకపోయినా, ఈ వార్త అభిమానుల్లో భారీ అంచనాలను పెంచుతోంది. కృతి సనన్ తెలుగు ప్రేక్షకులకు కొత్త కాదు. ఆమె టాలీవుడ్ ఎంట్రీ సుకుమార్ దర్శకత్వంలో వచ్చిన వన్ నేనొక్కడినే చిత్రంతో జరిగింది. ఈ సినిమాలో మహేష్ బాబు సరసన నటించి వెండితెరకు పరిచయమయ్యారు. ఆ తర్వాత దోచేయ్‌లో నాగచైతన్యతో కలిసి కనిపించారు. అయితే ఈ రెండు చిత్రాలు బాక్సాఫీస్ వద్ద ఆశించిన విజయాన్ని అందుకోలేకపోయాయి. దీంతో కృతి బాలీవుడ్‌కు మకాం మార్చి అక్కడ వరుస అవకాశాలతో స్టార్ హీరోయిన్‌గా ఎదిగారు.

## కమల్, రజనీల మూవీపై
# సర్వత్రా ఆసక్తి
### 2027లో షూటింగ్ మొదలవుతుందని టాక్



46 ఏళ్ల లాంగ్ గ్యాప్ తర్వాత లెజెండరీ యాక్టర్లు కమల్ హాసన్, రజనీకాంత్ కాంబోలో సినిమా వస్తున్న విషయం తెలిసిందే. ఈ చిత్రానికి 'జైలర్'ఫేం నెల్సన్ దిలీప్ కుమార్ దర్శకత్వం వహిస్తున్నాడు. అనిరుధ్ రవిచందర్ మ్యూజిక, బ్యాక గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. ప్రతీ రోజు ఏదో ఒక అప్‌డేట్ నెట్టింట వైరల్ అవుతూ సినిమాపై హైప్ పెంచేస్తోంది. తాజా న్యూస్ ఒకటి మూవీ లవర్స్‌తోపాటు అభిమానుల్లో క్యూరియాసిటీ రేకెత్తిస్తుంది. సినిమా షూటింగ్‌ఎప్పుడెప్పుడు మొదలవుతుందా.. అని ఎదురు చూస్తున్నఅభిమానుల కోసం అదిరిపోయే వార్త షేర్ చేశాడు మ్యూజిక డైరెక్టర్ అనిరుధ్ రవిచందర్. ఈ టాలెంటెడ్ కంపోజర్ ప్రకారం ఈ మూవీ షఉట్ వచ్చే ఏడాది మొదలు కానుందని చెప్పాడు. ప్రస్తుతం రజినీకాంత్, కమల్ హాసన్ తమ కమిట్‌మెంట్స్ పూర్తి చేసుకున్న తర్వాత ఈ ప్రాజెక్ట షూటింగ్‌లో చేరనున్నారని ఫిలింనగర్ సర్కిల్ ఇన్‌సైడ్ టాక. భారీ బ్జడెట్‌తో తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని రెడ్ జెయింట్ మూవీస్ నిర్మిస్తోంది. కాగా ఈ సినిమాని 80, 90ల్లో ఉపయోగించిన ఫిల్మ్ కెమెరాలతో షూట్ చేయనున్నారంటూ ఓ క్రేజీ అప్‌డేట్ నెట్టింట వైరల్ అవుతోంది.



## మణిపురి బూంగ్‌కు
# బ్రిటిష్ అకాడమీ అవార్డు

మణిపురి భాషలో తెరకెక్కిన 'బూంగ్' చిత్రం ప్రతిష్టాత్మకమైన బ్రిటీష్ అకాడమీ ఆఫ్ ఫిల్మ్ అండ్ టెలివిజన్ ఆర్ట్స్ 2026 అవార్డుల్లో సత్తా చాటిన సంగతి తెలిసిందే. ఈ చిత్రం 'బెస్ట్ చిల్డ్రన్ అండ్ ఫ్యామిలీ ఫిల్మ్' కేటగిరీలో విజేతగా నిలవడమే కాకుండా గెలుచుకున్న తొలి భారతీయ సినిమాగా చరిత్ర సృష్టించింది. ఈ అద్భుత విజయం తర్వాత మేకర్స్ ఈ చిత్రాన్ని దేశవ్యాప్తంగా భారీ స్థాయిలో విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. తాజాగా ఈ సినిమా విడుదల తేదీతో పాటు ట్రైలర్‌ను విడుదల చేసింది చిత్ర యూనిట్. ప్రపంచ వేదికపై భారతీయ ప్రాంతీయ సినిమా సత్తాను చాటిన ఈ చిత్రం మార్చి 6న థియేటర్లలోకి రాబోతుంది. ఎక్సెల్ ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై ప్రముఖ నిర్మాతలు ఫర్హాన్ అక్తర్, రితేష్ సిధ్వానీ ఈ ప్రాజెక్టును నిర్మించగా, లక్ష్మీప్రియ దేవి దర్శకత్వం వహించారు. ఈ సినిమా కథ విషయానికి వస్తే, మణిపూర్‌లోని ఒక మారుమూల గ్రామానికి చెందిన 'బూంగ్' అనే చిన్నారి చుట్టూ కథ తిరుగుతుంది. తన తల్లి ముఖంలో చిరునవ్వు చూడాలని తపించే ఆ బాలుడు, ఆమెకు ఇచ్చే అత్యంత విలువైన బహుమతి తన తండ్రిని తిరిగి ఇంటికి తీసుకురావడమేనని బలంగా నమ్ముతాడు. ఈ క్రమంలో తన స్నేహితుడితో కలిసి తండ్రి కోసం అతడు చేసే అన్వేషణ, ఆ ప్రయాణంలో ఎదురయ్యే అనుభవాలు ప్రేక్షకులను కంటతడి పెట్టిస్తాయి.

# సాంప్రదాయిని సుప్పిని సుద్దిపూసని ఓ మంచి చిత్రం

శివాజీ, లయ మరోసారి నవ్వులు పంచేందుకు సిద్ధమయ్యారు. వారిద్దరూ ప్రధాన పాత్రల్లో నటించిన సినిమా 'సాంప్రదాయిని సుప్పిని సుద్దపూసని' సుధీర్ శ్రీరామ్ దర్శకుడు. 'ఈటీవీ విన్' ఒరిజినల్ మూవీగా రూపొందిన ఈ సినిమా థియేటర్లలో ఈనెల 6న విడుదల కానుంది. ఈ సందర్భంగా ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించారు. అందులో శివాజీ మాట్లాడుతూ మన దేశంలో వినోదం అనగానే సినిమానే గుర్తుకొస్తుందన్నారు. ఈటీవీ విన్ నుంచి సినిమా వస్తుందంటే ఆడియన్స్‌లో ఆసక్తి రెట్టింపు అవుతుంది. వారికి మరింత వినోదం ఇవ్వడం కోసం ఈటీవీ విన్ ప్రత్యేక ఆఫర్‌ను కూడా ప్రకటించింది. సింగిల్ స్క్రీన్స్‌లో రూ.499కే నాలుగు టికెట్స్‌తో పాటు లార్జ్ పాప్‌కార్న్, ఎంపిక చేసిన మల్టీప్లెక్స్ ల్లో రూ.799కే నాలుగు టికెట్స్‌తో పాటు లార్జ్ పాప్‌కార్న్ అందించాలని నిర్ణయించుకుంది. సినిమా అందరికీ చేరువ కావాలనే ఈ ఆఫర్‌ను 'ఈటీవీ విన్' బిజినెస్ హెడ్ సాయికృష్ణ ప్రకటించారు.



Printed, Published & Owned by B.Srinivas, Printed at Sree Seshasai Enterprises Plot no.98/1, Co-operative Industrial Estate, Gandhi Nagar, Near Balanagar Medchel, Malkajgiri Dist. Hyderabad 500037 (T.S)
Published at Plot S11, 3rd Floor, Ballard Estate Margadarshi Building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B.Srinivas, PRGI.REGN.NO. APTEL /2003/11288, CELL : +91 8333068787